RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:58 SUNDAY,JULY 15,2026 PAGES:12 COST:2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :58 ఆదివారం, జూలై 26, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# విద్యార్థుల విజయాన్ని మా ఖాతాలో వేసుకోం



**హైదరాబాద్, జులై 25:** విద్యార్థుల పోరాటం ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీని ఖండిస్తూ పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని **మిగతా2లో**



## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

2

## రాష్ట్రంలోనే నల్గొండను అభివృద్ధికి కేరాఫ్‌గా తీర్చిదిద్దుతాం



**రూ.65 కోట్ల ఫ్లైఓవర్ ప్రారంభం**

**ఔటర్ రింగ్ రోడ్డు, తాగునీరు, సీసీ రోడ్లకు భారీ నిధులు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**తెలంగాణ పత్రిక జులై 25 :** నల్గొండ ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన అభివృద్ధి నగరంగా నల్గొండను తీర్చిదిద్దుతామని రాష్ట్ర రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రయాణానికి అండగా నిలిచిన నల్గొండ ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత **మిగతా2లో**

## రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్
- అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపన్న పొన్నం
- కేంద్రంపై ఉన్న వ్యతిరేకతకు ఇది నిదర్శనమని వ్యాఖ్య

2



## హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు



- ఉద్దేశపూర్వకంగా కొందరు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారన్న పొంగులేటి 2
- కాంగ్రెస్ పాలనలో 20 శాతం వరకు రియల్ ఎస్టేట్ అభివృద్ధి చెందిందని వెల్లడి
- హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నామన్న మంత్రి



## ఆ రేషన్ కార్డుదారులకు కేంద్రం బిగ్ అప్‌డేట్..

**ప్రతి వ్యక్తికి 7 కిలోల బియ్యం!**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇప్పటివరకు ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నా నెలకు 35 కిలోలు ఉచితంగా అందించేవారు. కానీ ఇక నుంచి వ్యక్తి చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జాతీయ ఆహార భద్రత చట్టం- 2013లో మార్పులు చేయాలని కేంద్ర..రేషన్ సరుకుల విధానంలో కేంద్రం కీలక మార్పులు చేస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం అంత్యోదయ అన్న యోజన కింద లబ్ధి పొందుతున్న కుటుంబాలకు సభ్యుల సంఖ్యతో సంబంధం **మిగతా2లో**



## తెలుగు రాష్ట్రాల్లో తొలి వందే భారత్ స్లీపర్‌కు లైన్ క్లియర్..

**ఈ రూట్లోనే పరుగులు.. ముహూర్తం ఫిక్స్!**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వందే భారత్ ప్రయాణికులకు శుభవార్త. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు రానున్నాయి. ఈ మేరకు రైల్వేశాఖ కసరత్తులు చేస్తోంది. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. వీటిల్లో స్లీపర్ క్లాసులు లేవు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లేవారు అసౌకర్యానికి గురవుతున్నారు. వందే భారత్ ప్రయాణికులకు గుడ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల ప్రజలకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. త్వరలో వందే భారత్ స్లీపర్ రైళ్లను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ నడుస్తున్నాయి.**మిగతా12లో**

## అమర్‌నాథ్ యాత్ర మళ్లీ ప్రారంభం..



**6 రోజుల తర్వాత జమ్మూ నుంచి బయల్దేరిన యాత్రికులు...**


**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రతికూల వాతావరణం కారణంగా ఆరు రోజుల పాటు నిలిచిపోయిన అమర్‌నాథ్ యాత్ర మళ్లీ ప్రారంభమైంది. జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి 6,269 మంది భక్తులు కట్టుదిట్టమైన భద్రత మధ్య బాల్తాల్‌కు బయలుదేరగా, ఇప్పటి వరకు దాదాపు 4 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్ గుహను దర్శించుకున్నారుప్రతికూల వాతావరణ **మిగతా2లో**



## తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం

**హైదరాబాద్, జులై 25:** మిషన్ భగీరథపై మంత్రి సీతక్క శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి **మిగతా2లో**

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం..




- హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం
- పదేపదే ధిక్కరణ పిటిషన్లు వచ్చినా తీరు మారలేదని వ్యాఖ్య

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్..

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను ప్రశంసించిన బండి సంజయ్ -ఇది బీజేపీ 'దేశమే ముందు' అనే సిద్ధాంతానికి నిదర్శనమన్న కేంద్రమంత్రి -పదవులు శాశ్వతం కాదని, ప్రజా విశ్వాసమే ముఖ్యమని వ్యాఖ్య

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక


# ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

ఆందోళనల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. నీట్ పరీక్ష ప్రశ్నా పత్రం లీక్ వెలుగులోకి రావడంతో కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు నిరసనలు చేపట్టి, పేపర్ లీక్‌లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) సవరణ బిల్లు--2026 ముసాయిదాను విడుదల చేసి, పేపర్ లీక్‌లు, పరీక్షల అక్రమాలపై కఠిన శిక్షలు, భారీ జరిమానాలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, కాలపరిమితిలో విచారణ వంటి కీలక నిబంధనలను ప్రతిపాదించింది. అంతేకాదు, మరో అడుగు ముందుకు వేసి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఇప్పుడు ఈ వివాదానికి శాశ్వత పరిష్కారంగా నిలిచింది. మరోవైపు, ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కేంద్ర మంత్రివర్గంలో విద్యాశాఖ బాధ్యతలను ఎవరు చేపడతారనే అంశంపై ఆసక్తి నెలకొంది. త్వరలోనే కొత్త విద్యాశాఖ మంత్రిని నియమించే అవకాశం ఉంది. అయితే రాజీనామాపై కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన, రాష్ట్రపతి ఆమోదం, తదుపరి బాధ్యతల కేటాయింపుపై పూర్తి వివరాలు వెలువడాల్సి ఉంది. ఇదిలా ఉండగా, విద్యార్థి సంఘాలు ఈ పరిణామాన్ని స్వాగతిస్తూ, పరీక్షల వ్యవస్థలో పారదర్శకత, బాధ్యులపై కఠిన చర్యలు, దీర్ఘకాలిక సంస్కరణలు అమలు చేయాలని కేంద్రాన్ని కోరుతున్నాయి.

# రాష్ట్రంలోనే నల్గొండను అభివృద్ధికి కేరాఫ్‌గా తీర్చిదిద్దుతాం

యువజన కాంగ్రెస్ నాయకుడిగా ప్రారంభమైన తన రాజకీయ ప్రయాణానికి అండగా నిలిచిన నల్గొండ ప్రజల రుణం తీర్చుకునే బాధ్యత తనపై ఉందని పేర్కొన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ జంక్షన్ నామ్ రోడ్డుపై రూ.65 కోట్ల వ్యయంతో నిర్మించిన ఫ్లైఓవర్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ, హైదరాబాద్‌లోని ఫ్లైఓవర్ల తరహాలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ప్రముఖుల చిత్రాలతో ఈ ఫ్లైఓవర్‌ను అందంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. దిశా నిర్దేశక బోర్డులు, పేర్ల బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

**ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.750 కోట్ల మంజూరు**

నల్గొండ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, కాలుష్యం, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ.750 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. మర్రిగూడ, చర్లపల్లి తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీల నిర్మాణానికి రూ.300 కోట్ల ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అదేవిధంగా నల్గొండ పట్టణ తాగునీటి పథకం కోసం రూ. 290 కోట్ల ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు చెప్పారు. బ్రాహ్మణవెల్లంల మినీ ట్యాంక్ అభివృద్ధి, బక్కతాయికుంట అభివృద్ధి పనులకు రూ.7 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. పట్టణానికి అదనపు విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు పంపామని తెలిపారు. రోడ్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పూర్తి స్థాయిలో పరిహారం అందించామని, నల్గొండ అభివృద్ధికి అవసరమైన ప్రతి రూపాయి నిధులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు సహాయం**

నిరుపేదలకు అవసరమైన సహాయాన్ని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి తెలిపారు. ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం అండ నల్గొండ పట్టణంలోని చర్లపల్లి చేనేత సహకార సంఘం లిమిటెడ్ నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, చేనేత కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తెలంగాణ చేనేత వస్త్రాలకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో చేనేత కార్మికుల పాత్ర విశిష్టమని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత రంగ అభివృద్ధి, కార్మికుల జీవనోపాధి బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు.

ప్రజల వినతులు స్వీకరించిన మంత్రి

అనంతరం క్లాక్ టవర్ సమీపంలోని క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి పలు వినతిపత్రాలు స్వీకరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

# హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ కుదేలైందనే ప్రచారంలో నిజం లేదు

గత రెండున్నరేళ్ల ప్రజా ప్రభుత్వ పాలనలో 15 నుంచి 20 శాతం రియల్ ఎస్టేట్ అభివృద్ధి జరిగిందని, ప్లాట్ల విక్రయాలు ఏకంగా 40 శాతం వరకు పెరిగాయని వెల్లడించారు. గత పదేళ్ల పాలనతో పోలిస్తే ఈ రెండున్నరేళ్లలోనే రెసిడెన్షియల్ మార్కెట్ విశేషంగా పుంజుకుందని తెలిపారు. 2004-2014 మధ్య నాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రుల దూరదృష్టి వల్లే ఓఆర్ఆర్, అంతర్జాతీయ విమానాశ్రయం, ఐటీ సెక్టార్ అభివృద్ధితో హైదరాబాద్ రోల్ మోడల్‌గా మారి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని మంత్రి గుర్తుచేశారు. ఇటీవలి దావోస్ పర్యటనలో కూడా పలువురు అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు నగరంలో పెట్టుబడులకు ఆసక్తి చూపారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధమైన చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా రూ.7 వేల కోట్లతో మూసీ ప్రక్షాళన, సుందరీకరణ ప్రాజెక్టును చేపడుతున్నామని... తొలి విడత 28 కిలోమీటర్ల పరిధికి వారం పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. అలాగే పాతబస్తీని కలుపుతూ రెండో విడతగా రూ.24 వేల కోట్ల వ్యయంతో 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ, ఆర్ఆర్ఆర్ నుంచి ఓఆర్ఆర్‌లను కలుపుతూ రేడియల్ రోడ్ల నిర్మాణ ప్రతిపాదనలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో భూముల భద్రత, భరోసా కోసం 'భూభారతి' చట్టాన్ని అందుబాటులోకి తెచ్చామని, దానిలోని చిన్నపాటి సాఫ్ట్‌వేర్ సమస్యలను మరో 15-20 రోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే జీహెచ్ఎంసీ/కోర్ పరిధిలోని పేదల కోసం తొలి విడతగా లక్ష ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రియల్ ఎస్టేట్ ప్రతినిధుల కోరిక మేరకు అనుమతుల ప్రక్రియలో 'ఫాస్ట్ ట్రాక్' సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

# రాహుల్ పోరాటం, విద్యార్థుల ఐక్యత వల్ల కేంద్రం దిగివచ్చింది

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థులు, ఉద్యమకారుల విజయమని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇది అప్రజాస్వామిక విధానాలపై సాధించిన గొప్ప గెలుపని ఆయన అభివర్ణించారు. రాహుల్ గాంధీ పోరాటం, దేశవ్యాప్తంగా విద్యార్థులు చూపిన ఐక్యత వల్ల కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలతో ఆడుకోవద్దనే బలమైన గుణపాఠం కేంద్రానికి దక్కిందని స్పష్టం చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వ పతనానికి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామానే మొదటి మెట్టు అని పొన్నం ప్రభాకర్ విమర్శించారు. విద్యార్థుల నిరసనలను అణచివేసేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, మెట్రో సేవలు బంద్ చేసి, లాఠీ ఛార్జీలు జరిపినా వెరవకుండా వేలాది మంది విద్యార్థులు ధర్నాలో పాల్గొనడం కేంద్రంపై ఉన్న తీవ్ర వ్యతిరేకతకు నిదర్శనమని అన్నారు. ఉద్యమించి విజయం సాధించిన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులోనూ ప్రజావ్యతిరేక విధానాలపై ఇదే రీతిలో ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధం: మంత్రి సీతక్క

హైదరాబాద్, జులై 25: మిషన్ భగీరథపై మంత్రి సీతక్క శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. తాగునీటి సమస్యలు రాకుండా 100 రోజుల యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉందన్నారు. సింగూరు, పాలేరు నీటి నిల్వలపై నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజువారీ రిజర్వాయర్ల నీటిమట్టాలను సమీక్షించాలని సూచించారు. స్థానిక నీటి వనరులను వినియోగించేలా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. బోర్‌వెల్స్ వద్ద రీఛార్జింగ్ పిట్స్, రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులు వేగవంతం చేయాలని తెలిపారు. గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులతో నీటి సరఫరాపై సమాచారం అందించాలని మంత్రి సూచనలు చేశారు. మహిళా సంఘాలు, సర్పంచ్‌లు, వార్డు సభ్యుల సమన్వయంతో నీటి నిర్వహణ చేపట్టాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకూడదని మంత్రి స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా ఎల్‌నీనో పరిస్థితులు ఉన్నాయని.. ఆ ప్రభావం తెలంగాణ మీద కూడా ఉందని మంత్రి తెలిపారు. మిషన్ భగీరథ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. అశ్రద్ధ, అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని.. చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 16వ ఆర్థిక సంఘం నిధులను తాగునీటి అవసరాల కోసం వెచ్చించుకోవచ్చని తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యం నివ్వాలని కేంద్రం గైడ్‌లైన్స్ కూడా ఇచ్చిందన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఏర్పడితే ఆర్థిక సంఘం నిధులతో మంచినీటిని సరఫరా చేయాలని మంత్రి ఆదేశించారు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా తాగునీరు ఇవ్వలేని పరిస్థితుల్లో ఉండొద్దన్నారు. పైప్ లీకేజీలు, రిపేర్ల కారణంగా ఏదైనా ఒక రోజు నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో.. గ్రామస్థులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా ప్రజలు సంసిద్ధంగా ఉంటారని చెప్పారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో మిషన్ భగీరథ ఇంజనీర్లు మరింత జవాబుదారితనంగా ఉండాలని తెలిపారు. 2023లో కూడా ఇలాంటి పరిస్థితి ఎదురైనప్పుడు సమర్థవంతంగా పనిచేసి ఎక్కడా తాగునీటి సమస్య లేకుండా చేశామని గుర్తుచేశారు. ఎల్‌నినో పరిస్థితులను సవాళ్లుగా తీసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా అధిగమించాలని అధికారులకు సీతక్క సూచించారు. కొన్ని గ్రామాల్లో పరిస్థితులు కాస్త ప్రతికూలంగా ఉన్నాయని.. అక్కడ వారం రోజులలోపు ప్రత్యామ్నాయ ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. మిషన్ భగీరథతో అనుసంధానం చేయని ఆదివాసి గిరిజన గ్రామాల్లో ఏఈలు పర్యటించి వారం రోజుల్లో నివేదిక సమర్పించాలన్నారు. మండల వారీగా సర్పంచ్‌లతో ఏఈలు సమావేశం కావాలని.. మండలంలో జరుగుతున్న మంచినీటి సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# ఆ రేషన్ కార్డుదారులకు కేంద్రం బిగ్ అప్‌డేట్.. ప్రతి వ్యక్తికి 7 కిలోల బియ్యం!

ఇప్పటివరకు ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నా నెలకు 35 కిలోలు ఉచితంగా అందించేవారు. కానీ ఇక నుంచి వ్యక్తి చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జాతీయ ఆహార భద్రత చట్టం- 2013లో మార్పులు చేయాలని కేంద్ర..రేషన్ సరుకుల విధానంలో కేంద్రం కీలక మార్పులు చేస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న విధానం ప్రకారం అంత్యోదయ అన్న యోజన కింద లబ్ధి పొందుతున్న కుటుంబాలకు సభ్యుల సంఖ్యతో సంబంధం లేకుండా నెలకు 35 కిలోల ధాన్యం అందిస్తున్నారు. మరోవైపు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ప్రాధాన్య వర్గానికి చెందిన లబ్ధిదారులకు ఒక్కో వ్యక్తికి 5 కిలోల చొప్పున ధాన్యం ఇస్తున్నారు. అయితే ఈ విధానం వల్ల పెద్ద కుటుంబాలు కొన్ని సందర్భాల్లో నష్టపోతున్నాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. కుటుంబ సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ 35 కిలోలకే పరిమితం కావడంతో ఒక్కో వ్యక్తికి అందే ధాన్యం పరిమాణం తగ్గిపోతోందని అధికారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యంత పేద వర్గాలకు చెందిన పెద్ద కుటుంబాలు దీనివల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని గుర్తించారు. ఇప్పటివరకు ఎంతమంది కుటుంబ సభ్యులు ఉన్నా నెలకు 35 కిలోలు ఉచితంగా అందించేవారు. కానీ ఇక నుంచి వ్యక్తి చొప్పున పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జాతీయ ఆహార భద్రత చట్టం- 2013లో మార్పులు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందిప్రభుత్వం అంత్యోదయ అన్న యోజన (ఆూఆ్) కింద ధాన్యం కేటాయింపును, ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల నుండి ప్రతి వ్యక్తికి నెలకు 7 కిలోలకు (గరిష్ట పరిమితి 35 కిలోలతో) తగ్గించాలని యోచిస్తోంది. ఒకరకంగా చెప్పాలంటే రేషన్ కోటాలో కాస్త కొత విధించినట్లేనని చెప్పవచ్చు. ఆహార, ప్రజా పంపిణీ శాఖ, జాతీయ ఆహార భద్రతా చట్టం, 2013కు సవరణలను ప్రతిపాదించగా, ఆహార మంత్రిత్వ శాఖ జాతీయ ఆహార భద్రతా (సవరణ) బిల్లు, 2026పై జూలైలోగా ప్రజల నుండి అభిప్రాయాలను కోరింది. ప్రతిపాదిత కొత్త నిబంధన ప్రకారం.. ఇకపై కుటుంబ ఆధారిత కేటాయింపునకు బదులుగా ఒక్కో వ్యక్తికి నెలకు 7 కిలోల చొప్పున ధాన్యాన్ని అందించేలా సవరణ ప్రతిపాదించారు. అయితే, ఏ కుటుంబానికి అయినా గరిష్ట పరిమితిని 35 కిలోలుగా నిర్ణయించారు. సాధారణ ప్రాధాన్యత ఉన్న పేద కుటుంబాలకు ప్రస్తుతం మనిషికి 5 కిలోల చొప్పున రేషన్ ఇస్తున్నారు. కానీ, పెద్ద ఆూఆ్ కుటుంబాల్లో (సభ్యులు ఎక్కువ ఉన్న చోట) కుటుంబానికి 35 కిలోలే రావడంతో ఒక్కో వ్యక్తికి అందే ఆహార ధాన్యం పరిమాణం మిగతా పేదల కంటే తక్కువగా ఉంటోంది. ఈ వ్యత్యాసాన్ని సరిచేసి, పెద్ద కుటుంబాలకు న్యాయం చేయడమే ఈ కొత్త విధానం ముఖ్య ఉద్దేశం. కొత్త నిబంధన అమలు విధానం (ఉదాహరణలు): 2 సభ్యులు ఉన్న కుటుంబం నెలకు 14 కిలోలు లభిస్తాయి (2ఞ7 కిలోలు) 5 లేదా అంతకంటే ఎక్కువ మంది ఉన్న కుటుంబానికి గరిష్ట పరిమితి ప్రకారం 35 కిలోలు లభిస్తాయి. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖ 'జాతీయ ఆహార భద్రత (సవరణ) బిల్లు, 2026' పై ప్రజల అభిప్రాయాలను కోరింది. లబ్ధిదారులకు ఉచిత బియ్యం, గోధుమల సరఫరా మునుపటిలాగే కొనసాగుతుంది.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై బండి సంజయ్.. 'దేశమే ముందు' అని ప్రశంస

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు. ఇది బీజేపీ అనుసరించే "దేశం మొదట, పార్టీ తర్వాత, వ్యక్తిగతం ఆఖరు" అనే మూల సిద్ధాంతానికి నిదర్శనమని ఆయన శనివారం పేర్కొన్నారు. పదవులు శాశ్వతం కాదని, ప్రజల విశ్వాసమే అత్యంత కీలకమని బండి సంజయ్ అభిప్రాయపడ్డారు. విద్యార్థి ఉద్యమ నేత స్థాయి నుంచి కేంద్ర మంత్రిగా కీలక బాధ్యతల వరకు ధర్మేంద్ర ప్రధాన్ దశాబ్దాలుగా దేశానికి అందించిన సేవలను కొనియాడుతూ, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజాస్వామ్యం అంటే ప్రజల గొంతుకను వినడం, వారి అభిప్రాయాలను గౌరవించడమేనని బండి సంజయ్ వివరించారు. క్లిష్ట సమయాల్లో బాధ్యతను స్వీకరించే ధైర్యం ప్రదర్శించడమే నిజమైన నాయకత్వ లక్షణమని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణలో ఎదురైన అవకతవకలపై విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో, ప్రజాభిప్రాయానికి విలువనిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం ఆయన నైతిక విలువలకు నిదర్శనమని కొనియాడారు. నీట్-యూజీ సహా పలు పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)తో పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేస్తున్న విషయం విదితమే. ఈ పరిణామాల మధ్యే ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన రాజీనామా లేఖను సమర్పించారు. కాగా, ఇది ప్రజాస్వామ్య పోరాట ఫలితమని, యువత ఉద్యమానికి లభించిన విజయమని ప్రతిపక్ష నేతలు అభివర్ణిస్తున్నారు.

## హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు తీవ్ర ఆగ్రహం.. క్షమాపణ చెప్పాల్సిందేనని ఆదేశం

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వ్యవహారశైలిపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే వివాదంపై మూడుసార్లు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలైనప్పటికీ, ఆయన వైఖరిలో మార్పు రాకపోవడాన్ని ఉన్నత న్యాయస్థానం తీవ్రంగా మందలించింది. కనీసం క్షమాపణ కూడా కోరకుండా ఆయన దాఖలు చేసిన అఫిడవిట్ అహంకారపూరిత ధోరణికి నిదర్శనమని జస్టిస్ జూకంటి అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా లోతుకుంట పరిధిలోని 40 ఎకరాల భూమిలో జులై 17న హైడ్రా అధికారులు చేపట్టిన కూల్చివేతలపై శాంతా శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై శుక్రవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం ఘాటు వ్యాఖ్యలు చేసింది. కమిషనర్ వెంటనే క్షమాపణ చెప్పాలని, వివాదాస్పద భూమి విషయంలో మళ్లీ జోక్యం చేసుకోబోమని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆదేశించింది. ఇలాంటి అధికారుల విషయంలో కఠినంగా వ్యవహరించకపోతే, చట్టం ముందు అందరూ సమానమే అనే ప్రాథమిక సూత్రం దెబ్బతింటుందని కోర్టు పేర్కొంది. కేసులో ప్రతివాది కాకపోయినప్పటికీ, సదరు అధికారి తనకు సర్వాధికారాలు ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని, హైకోర్టు చరిత్రలోనే ఇటువంటి ప్రవర్తన చూడలేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అడ్వొకేట్ జనరల్ అభ్యర్థన మేరకు ప్రస్తుతం సంయమనం పాటిస్తున్నామని, లేనిపక్షంలో కస్టడీకి ఆదేశించేవారమని హెచ్చరించారు. కేవలం ఒక జీవో (+ూ) ద్వారా ఏర్పాటైన హైడ్రాకు ఇన్ని అధికారాలు ఎక్కడివని, ఎంపిక చేసిన స్థలాలనే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## విద్యార్థుల విజయాన్ని మా ఖాతాలో వేసుకోం

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ విద్యార్థులపై నమోదైన కేసులను వెంటనే తొలగించాలని, వారి విజయాన్ని కాంగ్రెస్ ఖాతాలో వేసుకోబోమని స్పష్టం చేశారు. విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే తొలగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఎంపీలంతా ఇదే నినాదాన్ని వినిపించాలని సూచించారు. విద్యార్థుల పోరాటం వల్లే కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేశారని, ఇది యువత సాధించిన విజయమని అన్నారు. విద్యార్థుల మోహాల్లో కనిపిస్తున్న ఆనందమే అసలైన విజయమని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చప్పన్ ఇంచ్ ఛాతీ అంటూ గొప్పలు చెప్పుకునే నాయకత్వం.. దేశ యువత ముందు ఓడిపోయిందని విమర్శించారు. అయితే విద్యార్థులపై నమోదైన కేసులు ఇంకా తొలగించలేదని, వెంటనే వాటిని ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. నీట్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించలేదని ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించే వరకూ వారి తరఫున కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని సీఎం స్పష్టం చేశారు.

## అమర్‌నాథ్ యాత్ర మళ్లీ ప్రారంభం.. 6 రోజుల తర్వాత జమ్మూ నుంచి బయల్దేరిన యాత్రికులు...

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రతికూల వాతావరణం కారణంగా ఆరు రోజుల పాటు నిలిచిపోయిన అమర్‌నాథ్ యాత్ర మళ్లీ ప్రారంభమైంది. జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి 6,269 మంది భక్తులు కట్టుదిట్టమైన భద్రత మధ్య బాల్తాల్‌కు బయలుదేరగా, ఇప్పటి వరకు దాదాపు 4 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్ గుహను దర్శించుకున్నారుప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఆరు రోజుల పాటు నిలిపివేసిన వార్షిక అమర్‌నాథ్ యాత్ర శుక్రవారం మళ్లీ ప్రారంభమైంది. వాతావరణం మెరుగుపడటంతో జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి 6 వేల మందికి పైగా భక్తులు కాశ్మీర్‌లోని బాల్తాల్ బేస్ క్యాంప్‌కు బయలుదేరారు. జూలై 19 నుంచి జమ్మూ-కాశ్మీర్‌లో భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణం కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. యాత్రకు సంబంధించిన బాల్తాల్, పహల్గామ్ రెండు మార్గాలపైనా ప్రయాణాన్ని అధికారులు నిలిపివేశారుఅయితే, వాతావరణ పరిస్థితులు మెరుగుపడటంతో పాటు జమ్మూ-శ్రీనగర్ జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు పునరుద్ధరించడంతో యాత్రను తిరిగి ప్రారంభించారు. ఉధంపూర్--రాంబన్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడటం, రాళ్లు జారిపడటం వల్ల మూడు రోజులుగా మూసివేసిన జాతీయ రహదారిని అధికారులు తాజాగా తెరిచారు. అధికారుల వివరాల ప్రకారం, 18వ విడతలో మొత్తం 6,269 మంది భక్తులు 223 వాహనాల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య తెల్లవారుజామున సుమారు 2:40 గంటలకు భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి బాల్తాల్‌కు బయలుదేరారు. ఈ బృందంలో 1,470 మంది మహిళలు, 25 మంది చిన్నారులు, 54 మంది సాధువులు ఉన్నారు. అయితే, ఈసారి పహల్గామ్ మార్గానికి ఎలాంటి వాహనాఇదిలా ఉండగా, జూలై 22న అనంత్‌నాగ్ జిల్లాలో అమర్‌నాథ్ యాత్ర భద్రతా విధుల్లో ఉన్న ఇండియన్ రిజర్వ్ పోలీస్ (×రా) సిబ్బందిపై జరిగిన ఉగ్రదాడిలో ఒక జవాన్ మృతి చెందడంతో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఏడాది అమర్‌నాథ్ యాత్రకు జూలై 2న జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంప్ వద్ద లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా జెండా ఊపి ప్రారంభించారు. అధికారికంగా యాత్ర జూలై 3న ప్రారంభమైంది. ఈ యాత్ర ఆగస్టు 28తో ముగియనుంది. ఇప్పటి వరకు దాదాపు 4 లక్షల మంది భక్తులు అమర్‌నాథ్ గుహ ఆలయాన్ని దర్శించుకున్నారు. వీరిలో సుమారు 1.20 లక్షల మంది భక్తులు జమ్మూలోని భగవతి నగర్ బేస్ క్యాంప్ నుంచి తమ యాత్రను ప్రారంభించారు. జమ్మూ బేస్ క్యాంప్ నుంచి బయలుదేరే భక్తులను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక కాన్వాయ్‌ల ద్వారా కాశ్మీర్‌కు తరలిస్తున్నారు.

# యూకేజీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకాల్లో జాప్యం.. చిన్నారుల విద్యపై ప్రభావం

**-40 రోజులు గడిచినా ఖాళీలు భర్తీ కాని ప్రభుత్వ పాఠశాలలు**

**-వెల్దుర్తి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణం**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 24 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి మండలంలోని పలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో యూకేజీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకాలు ఇంకా పూర్తి కాకపోవడంతో చిన్నారుల విద్యపై ప్రభావం పడుతోందని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు ప్రారంభమై 40 రోజులు దాటినా సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వెల్దుర్తి మండలంలోని శెట్టిపల్లి కుక్కునూరు మన్నేవార్ జలాల్పూర్, శేరిల గ్రామాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో యూకేజీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామక ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని రంగి కృష్ణ పేర్కొన్నారు. కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే దాదాపు 40 రోజులు గడిచినా చిన్నారులకు అవసరమైన సిబ్బంది లేకపోవడం వల్ల బోధనతో పాటు వారి సంరక్షణలో కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా యూకేజీ విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ అవసరమైన సమయంలో సిబ్బంది లేకపోవడం విద్యా ప్రమాణాలపై ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. సిబ్బంది కొరత కారణంగా ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల నమ్మకం దెబ్బతింటోందని, కొందరు ఇప్పటికే తమ పిల్లలను తిరిగి ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న యూకేజీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల నియామకాలను పూర్తి చేసి చిన్నారులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని రంగి కృష్ణ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలంటే ముందుగా అవసరమైన సిబ్బందిని అందుబాటులోకి తీసుకురావడం అత్యవసరమని ఆయన అన్నారు పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు అవసరమైన సిబ్బంది కూడా అందుబాటులో ఉంటేనే ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు అధికారులు తక్షణమే స్పందించి నియామక ప్రక్రియను పూర్తి చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# నీట్ పేపర్ లీకేజ్‌కు నిరసనగా వెల్దుర్తిలో విద్యాసంస్థలు బంద్

**-అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన.. విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్**

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 24 (తెలంగాణ పత్రిక):



నీట్ పరీక్ష పేపర్ లీకేజ్ ఘటనకు నిరసనగా శుక్రవారం వెల్దుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ యువజన సంఘం నాయకుడు పాంబండ శేఖర్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా పాంబండ శేఖర్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజ్ కారణంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమైన విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడేలా జరిగిన ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలను నిరసిస్తూ ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను అణచివేయకుండా, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. నీట్ పరీక్షా వ్యవస్థపై విద్యార్థులకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శక విచారణ చేపట్టి, భవిష్యత్తులో ఇలాంటి పేపర్ లీకేజ్ ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన భద్రతా చర్యలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కుమార్, అభిలాష్, ప్రసాద్, శంకర్, కృష్ణతో పాటు విద్యార్థి సంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఢిల్లీ విద్యార్థుల నీట్ ఉద్యమం మోడీ వెన్నులో వణుకు పుట్టించింది

**-టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్**

**-నైతిక బాధ్యతతో చేసే రాజీనామా, రాజకీయ విలువను పెంచుతుంది..**

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 26 తెలంగాణ పత్రిక



నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా ఈనెల 20 నుండి కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమం దేశ ప్రజలను కదిలించింది. విద్యార్థులపై పోలీసుల పైశాచిక లాఠీచార్జిని దేశంలో అన్ని పార్టీలు ఖండించాయి. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ సాగిన ఉద్యమం ప్రభుత్వ బల ప్రయోగంగా మారింది. విద్యార్థులపై పోలీసులు సాగించిన అరాచకం ప్రపంచాన్ని నివ్వేరపరచింది. మహిళా విద్యార్దినీలపై అసభ్యకరంగా ప్రవర్తించిన పోలీసుల తీరు విస్మయానికి గురి చేసింది. నీట్ పేపర్ లీక్ ఉద్యమం, ప్రజా ఉద్యమంగా మారింది. కాక్రోచ్ విద్యార్థి ఉద్యమం మోడీ వెన్నులో వణుకు పుట్టించింది. ప్రభుత్వ పాలనలో తప్పులు దొర్లినప్పుడు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసిన నాయకుడి పట్ల నైతిక విలువ పెరుగుతుందని, వాజ్పేయి ప్రభుత్వంలో రైల్వే మంత్రిగా పనిచేసిన నితీష్ కుమార్ యాదవ్ అప్పటి బెంగాల్ రైలు ప్రమాదానికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేశారు. ముంబైలో కసబ్ తీవ్రవాది కాల్పులకు బాధ్యత వహిస్తూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో హోం మంత్రిగా పనిచేసిన సుశీల్ కుమార్ షిండే రాజీనామా చేశారు. జలగల పదవిని పట్టుకొని వేలాడటం దిగజారుడుతనానికి నిదర్శనం అని, టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గౌరవురపు జగదీష్ అన్నారు. శనివారం ఆయన తెలంగాణ పత్రికతో ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ జలగలాగా పదవిని పట్టుకొని వేలాడటం సిగ్గుచేటన్నారు. నీట్ లీకేజ్ కి వ్యతిరేకంగా లక్షలాది మంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ నిరసన తెలియజేసిన విద్యార్థులపై దుర్మార్గంగా పోలీసులతో బలప్రయోగాన్ని ఉపయోగించి విద్యార్థుల శరీరాలను గాయాలపాలు చేసిన కేంద్ర ప్రభుత్వ చర్యలను ఆయన ఖండించారు. నీట్ ఎగ్జామ్స్ లో జరిగిన లీకేజీ అవినీతిపై చర్యలు తీసుకోవాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవరించడంతో, విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే వారిపై హింసకాండ కొనసాగుతుందని, ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించిన పౌరులను దేశద్రోహులుగా, టెర్రరిస్టులుగా, అర్బన్ నక్సలైట్లుగా, హిందూ వ్యతిరేకులుగా, ముద్రలు వేస్తూ బిజెపి ప్రభుత్వం ప్రజల్లో అశాంతిని రేపుతోందని ఆయన మోడీ ప్రభుత్వంపై మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశ ప్రజల్లో అభద్రతాభావం అలముకుందని ప్రజల రక్షణ కరువైందన్నారు. మోడీ పూర్తిగా పోలీస్ బలగాల బల ప్రయోగాన్ని ప్రజలపై మోపి తమ అనుకున్నది చేయాలనుకుంటున్నారని ఆరోపించారు. మోడీ క్యాబినెట్లో విద్యాశాఖ మంత్రిగా పనిచేస్తున్న ధర్మేంద్ర ప్రధాన్ చరిత్ర పరిశీలిస్తే ఆయన గతంలో పనిచేసిన శాఖలన్నిటిలో అవినీతి జరిగింది. ఏశాఖలో పనిచేస్తే ఆ శాఖ అవినీతి కేసులు ఎదుర్కొందని గత చరిత్రను గుర్తు చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు అమ్ముడుపోయి నీట్ పేపర్ లీక్ చేసినట్టుగా విద్యార్థులు భావిస్తున్నారు. తక్షణమే కేంద్ర విద్యా శాఖ మంత్రి మహేంద్ర ప్రధాన్ ని బర్తరఫ్ చేయాలని, టిఆర్ఎస్ నేత గౌరవరపు జగదీష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాక్రో జనతా పార్టీ సీజేపీ ఆధ్వర్యంలో మొదలైన విద్యార్థి ఉద్యమం క్రమంగా అసమానతల ఉద్యమంగా మరల పడ్డదని అన్నారు. ఈ ఉద్యమంలో విద్యార్థులతో పాటు నిరుద్యోగులు, యువత, రైతులు, కార్మికులు దేశవ్యాప్తంగా కదులుతున్నారని, రాబోవు కాలంలో మోడీ ప్రభుత్వానికి సమాధి కట్టే రోజులు ప్రారంభమయ్యాయని ఆయన హెచ్చరించారు. దేశ ప్రజల్లో మోడీపై భ్రమలు తొలిగాయని, బిజెపి ఎక్కడి నుంచి వచ్చిందో మళ్లీ అక్కడికే పోయే అవకాశం ఉందని అన్నారు. రెండు సీట్లతో మొదలైన ఆ పార్టీ మళ్లీ అదే స్థానానికి ప్రజలు చేరుస్తారని జోష్యం చెప్పారు. నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జరుగుతున్న విద్యార్థి ఉద్యమానికి తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని అన్నారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతుందని ఆయన తెలియజేశారు.

# వనదుర్గమ్మ సన్నిధిలో జిల్లా విద్యాధికారి

పాపన్నపేట, జూలై 25: (తెలంగాణ పత్రిక)



మెదక్ జిల్లా విద్యాశాఖ అధికారి రాజు శనివారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా అమ్మవారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ పండితులు శంకర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు, డిఇఓ రాజుకు వేద పండితులు ఏడుపాయల ఆలయ ప్రశస్తిని వివరించారు. ఆయన వెంట అక్షయ పాత్ర మెదక్ ప్లాంట్ మేనేజర్ త్రిపాఠి ,పవన్ కుమార్, రాకేష్ కుమార్ ,భట్టు నాగరాజు, వికాస్ రాజు, బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేటలో వేగంగా నమోదు (సార్) ప్రక్రియ: 90 శాతం పూర్తి



తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 25

దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సర్వే (సార్ )కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రావు, తాంద్ర పాలకూరి సుమిత్, ములకలపల్లి కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, వనమా శ్రీనివాసులు తదితరులు పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి, సర్వే పురోగతిపై రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా దమ్మపేట పరిధిలోని ఆరు పోలింగ్ కేంద్రాలలో ఇప్పటివరకు సుమారు 90 శాతం ప్రక్రియ పూర్తయిందని అధికారులు నాయకులకు వివరించారు. సర్వే జరుగుతున్న తీరుపై కాంగ్రెస్ నాయకులు సంతృప్తి వ్యక్తం చేశారు.

**ముఖ్యమైన పాయింట్లు:**

ప్రాంతం: దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయం (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా). కార్యక్రమం: ప్రత్యేక సమగ్ర సర్వే పరిశీలన. హాజరైన నాయకులు: ప్రభాకర్ రావు, తాంద్ర పాలకూరి సుమిత్, కక్కిరాల రమేష్ (మండల కాంగ్రెస్ అధ్యక్షుడు), వనమా శ్రీనివాసులు మరియు ములకలపల్లి కాంగ్రెస్ నాయకులు. ప్రస్తుత పురోగతి: 6 పోలింగ్ కేంద్రాల పరిధిలో 90 శాతం పని పూర్తి.

ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి

# మాసాయిపేటలో పరిశీలించిన నర్సాపూర్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి



వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 25 (తెలంగాణ పత్రిక):

మాసాయిపేట మండల కేంద్రంలో శనివారం కొనసాగుతున్న ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియను నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ అన్మేష్ రెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ప్రక్రియ పురోగతి గురించి అడిగి తెలుసుకుని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనదని, ప్రతి అర్హ ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించి, నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. ప్రజలు కూడా తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ అన్మేష్ రెడ్డి మాట్లాడుతూ, మాసాయిపేట మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ సజావుగా కొనసాగుతోందని తెలిపారు. ప్రతి కేంద్రంలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తున్నారని, అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను నమోదు చేసుకుని ప్రక్రియను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మహేష్ రెడ్డి, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, మాసాయిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మాసాయిపేట్ సర్పంచ్ కృష్ణారెడ్డి, నరసింహారెడ్డి, మండల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## హైకోర్టు న్యాయమూర్తులకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి ,జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో రెండు రోజుల పర్యటనకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ శనివారం జిల్లా కేంద్రంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ లక్ష్మీనారాయణ, జస్టిస్ ప్రవీణ్ కుమార్, జస్టిస్ మాధవీ లతలకు జిల్లా కలెక్టర్ పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులు శనివారం, ఆదివారం రెండు రోజులపాటు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించనున్నారు.

## పట్టణ స్వర్ణకారుల సంఘం ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 25

భద్రాద్రి కొత్తగూడెం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొత్తగూడెం పట్టణ స్వర్ణకారుల సంఘమును ఎన్నుకోవడం జరిగింది. కొత్తగూడెం పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా రాగిరాజు ఉపాధ్యక్షులు కోడూరునాగేశ్వరరావు కార్యదర్శి తంగళ్ళపల్లి లక్ష్మా చారి సహాయ కార్యదర్శిగా కొండపాక మోహన్ కోశాధికారి ఎలగందుల శంకరాచారిని కన్వీనర్ ముతోజు రాములును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. 13 మంది కమిటీ సభ్యులతో నూతన కార్యవర్గాన్ని అధ్యక్షులు రాగిరాజు ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. వీరందరికీ కొత్తగూడెం స్వర్ణకార సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియపరిచారు.



## కాంగ్రెస్ లోచేరిన బంజారా తాండ సర్పంచ్ సురేష్ నాయక్



కామారెడ్డి ,జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం నాగిరెడ్డి మండలం లోని బంజారా తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ సురేష్ నాయక్ శనివారం ఎమ్మెల్యే మదన్మోహన్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వతంత్ర సర్పంచిగా ఎన్నికైన సురేష్ నాయక్ తన అంచర్లైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్ మోహన్ నాయక్ లతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజాసంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర అభివృద్ధి పట్ల ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపే దానికి కృషి చేస్తూ ప్రజాసంస్థల పరిష్కారానికి అంకిత భావంతో పనిచేస్తామని వివరించారు.

# పెద్దపల్లి జిల్లాలో వేగంగా అభివృద్ధి పనులు





**-పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 23 గ్రామాల్లో భూ పునఃసర్వే ప్రారంభం**

**-వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి**

**-అధికారుల సూచనలు పాటించకుండా వరి సాగు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం**

**-త్వరలో ఓదెలలో నూతన కోర్టు భవనం నిర్మాణం**

**-భూ సమస్యలకు శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా దశలవారీగా భూ పునఃసర్వే**

**-రైతులు పూర్తి సహకారం అందించాలి**

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణ రావు**

పెద్దపల్లి,ప్రతినిధి జూలై-25 ( తెలంగాణ పత్రిక )

సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అధిక నీటి అవసరమయ్యే వరి పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి నష్టాలను నివారించుకోవాలని ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణరావు రైతులకు పిలుపునిచ్చారు. శనివారం ఓదెల మండల కేంద్రంలో రూ. 75 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసిప్రభుత్వ విప్ ప్రభుత్వ విప్ శాసనసభ్యులువిజయ రమణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు విజయరమణరావు మాట్లాడుతూ,జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యాశాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని ఇటీవలే గవర్నర్,ముఖ్యమంత్రి తో అవార్డు పొందినందుకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షనుఅభినందించారు. కొద్ది నెలల క్రితం శ్రీరాంపూర్‌లో నూతన తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించామని, నేడు ఓదెల తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లాలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఓదెలలో కోర్టు మంజూరైందని, త్వరలోనే నూతన కోర్టు భవన నిర్మాణాన్ని కూడా చేపడతామని చెప్పారు. జిల్లాలో డబుల్ రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని, పోత్కపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయిందని తెలిపారు. గత ఏడాది శ్రీరాంపూర్, ఓదెల మండలాల టెయిల్ ఎండ్ ప్రాంతాలకు కూడా సాగునీరు అందించగలిగామని చెప్పారు. గత సీజన్‌లో అధిక వర్షాలు కురిసిన సమయంలో రానున్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ముందుగానే అంచనా వేసి చెరువులను నింపాలని అధికారులకు సూచించామని, ఆ సమయంలో తీసుకున్న చర్యల వల్లే ప్రస్తుతం ఈ మండలాల్లో కొంత మేర నీరు అందుబాటులో ఉందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలను చూసి నీటి సమస్య ఉండదనే అపోహలో రైతులు ఉండవద్దని సూచించారు. ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో నాలుగు ఎకరాల్లో కందులు, మొక్కజొన్న, చిరుధాన్యాలు, పొద్దుతిరుగుడు, కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను సాగు చేయవచ్చని వివరించారు. కందులకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందని, నాలుగు నెలల్లోనే పంట చేతికి వచ్చి క్వింటాల్‌కు సుమారు రూ. 10 వేల వరకు ధర లభిస్తోందన్నారు. ఆగస్టు నెలలో నువ్వుల సాగు కూడా చేపట్టవచ్చని, వాటికి క్వింటాల్‌కు సుమారు రూ. 9 వేల వరకు మార్కెట్ ధర లభిస్తోందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన పంటలనే సాగు చేయాలని, వారి సూచనలు పాటించకుండా అధిక నీటి అవసరమయ్యే పంటలు సాగు చేస్తే రానున్న రోజుల్లో నీటి కొరత కారణంగా పంటలను కాపాడుకోవడం రైతులకు చాలా కష్టమవుతుందని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి పెద్దపల్లి జిల్లాకు వంద ఎకరాలకు కూడా సాగునీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. కొందరు చేసే తప్పుడు ప్రచారాలను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ప్రతి రోజూ మంచి వర్షాలు కురవాలని దేవుడిని ప్రార్థిస్తున్నామని, ప్రతి రైతు పరిస్థితులను అర్థం చేసుకుని జాగ్రత్తగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలకు మార్కెట్లో మంచి ధరలు లభించే అవకాశముందని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొంటూ, ప్రతి ఎకరానికి రూ. 6 వేల రైతు భరోసా అందిస్తున్నామని, ఇటీవల తొమ్మిది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ. 9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. వరి కొనుగోళ్లలో క్వింటాల్‌కు రూ. 500 బోనస్ కూడా ప్రభుత్వం అందిస్తోందని గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. గత రెండేళ్లలో ఓదెల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ. 5.5 కోట్ల నిధులు వెచ్చించామని తెలిపారు. గతంలో పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల లలో మౌలిక వసతులు గణనీయంగా మెరుగుపడ్డాయన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. గతంలో నెలకు కేవలం 30 నుంచి 40 ప్రసవాలు మాత్రమే జరిగేవని, ప్రస్తుతం నెలకు సుమారు 250 ప్రసవాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రూ. 53 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి మరో రెండు నెలల్లో ప్రారంభానికి సిద్ధం కానుందని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అన్ని రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,**

రాష్ట్రంలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు ప్రభుత్వం దశలవారీగా భూ పునఃసర్వే చేపట్టిందన్నారు. పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో నిర్వహించిన పునఃసర్వే ద్వారా వచ్చిన అనుభవాల ఆధారంగా ప్రస్తుతం ప్రతి జిల్లాలో మొదటి దశలో 70 గ్రామాల్లో భూ పునఃసర్వే చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇప్పటికే 23 గ్రామాల్లో భూ పునఃసర్వే ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దులను ఖరారు చేసి, అనంతరం ఆధునిక సాంకేతిక పరికరాలతో భూముల సర్వే నిర్వహిస్తామని చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం రైతులకు పూర్తి వివరాలు తెలియజేసి, అభ్యంతరాలు స్వీకరించి, వాటిని పరిశీలించి అవసరమైన సవరణలు చేసిన తర్వాతే తుది భూ వివరాలను పోర్టల్‌లో నమోదు చేస్తామని తెలిపారు. ఈ భూ పునఃసర్వే ద్వారా దాదాపు 99 శాతం భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రస్తుతం రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులు అత్యంత తీవ్రంగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులు వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలను సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకోవాలని సూచించారు. గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో భూగర్భ జలాలు సుమారు 2.5 మీటర్ల మేర తగ్గాయని తెలిపారు. నీటి లభ్యత తగ్గడంతో జలవిద్యుత్ ఉత్పత్తి తగ్గి విద్యుత్ సరఫరాపై ప్రభావం పడుతోందన్నారు. గ్రామాల్లోని చెరువుల్లో ప్రస్తుతం కేవలం 15 నుంచి 20 శాతం మాత్రమే నీటి నిల్వలు ఉన్నాయని, అందుబాటులో ఉన్న నీటిని అత్యంత పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు. రైతులు మొక్కజొన్న, ఆయిల్‌పామ్, కందులు, పెసర్లు, చిరుధాన్యాలు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు మంచి ఆదాయం లభిస్తుందని, జిల్లాలో ఆయిల్‌పామ్ పరిశ్రమ కూడా ఏర్పాటు కానున్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటల సాగు చేపట్టాలని, భూమిని ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని కోరారు. తహసీల్దార్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముందు ప్రభుత్వ విప్ శాసనసభ్యులు చింకుంట విజయరామరమణ రావు తో కలిసి జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష జలసిరి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, తహసిల్దార్ వనజ, ఎం.పి.డి.వో అనిల్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.






# “పోలీస్ అక్క” విధులు, బాధ్యతలపై మహిళా పోలీసులకు అవగాహన కార్యక్రమం







-మహిళా, బాలికల భద్రతకు పోలీస్ అక్క కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి.
-జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 25

జిల్లాలో అమలు చేయనున్న “పోలీస్ అక్క” కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు మహిళా పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ప్రత్యేక అవగాహన సమావేశంను శనివారం నాడు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నియమితులైన మహిళా పోలీస్ కానిస్టేబుళు “పోలీస్ అక్క”గా విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శించి విద్యార్థులతో స్నేహపూర్వకంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ర్యాగింగ్ నిరోధం, బుల్లీయింగ్, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా వంటి అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియజేసేలా విశ్వాసాన్ని కల్పించాలని సూచించారు. అదేవిధంగా, ఏదైనా నేరానికి సంబంధించిన సమాచారం అందిన వెంటనే సంబంధిత షీ టీమ్ ఎస్‌హెచ్‌ఓ కు సమాచారం అందించి చట్టపరమైన చర్యలు తీసుకునేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలతో నిరంతర సంబంధాలు కొనసాగిస్తూ, కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి మహిళా పోలీసు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. “పోలీస్ అక్క” కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి మహిళలు, బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించాలని మహిళా పోలీసు సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, షీటీం ఎస్‌హెచ్‌ఓ రమాదేవి, మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ సందర్భంగా ఇద్దరు జనరల్ మేనేజర్లకు ఘన సన్మానం







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 25

ఈ నెల జూలై 31న పదవీ విరమణ చేయనున్న సింగరేణి సంస్థ జీఎం (పర్సనల్/ఐఆర్‌పీఎం) కవితా నాయుడు జీఎం (ఈ ఀ ఎం), సెంట్రల్ వర్క్‌షాప్ దామోదరరావుకి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ఆధ్వర్యంలో (శనివారం) కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జీఎం ఎం. షాలేం రాజు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి, ఇద్దరు అధికారులను ఘనంగా సత్కరించారు. అనంతరం వారి విశిష్ట సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జీఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ, కవితా నాయుడు దామోదరరావు సుమారు 37సంవత్సరాలు విశిష్ట సేవలు అందించి సంస్థ అభివృద్ధికి, ఉద్యోగుల సంక్షేమానికి, సమర్థవంతమైన పరిపాలనకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. విధి నిర్వహణలో వారి నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావం, నాయకత్వ లక్షణాలు సంస్థకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. వారి సేవలు సింగరేణి చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. పదవీ విరమణ అనంతరం వారు ఆయురారోగ్యాలతో, ఆనందంగా కుటుంబ సభ్యులతో కలిసి సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కవితా నాయుడు దామోదరరావు మాట్లాడుతూ, సింగరేణిలో సేవలందించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని, విధి నిర్వహణలో సహకరించిన యాజమాన్యానికి, అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సింగరేణిలో గడిపిన అనుభవాలు జీవితాంతం మరపురానివిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం తో పాటు , ఎస్.ఓ టు జీఎం ఎం. గోవిందరావు , వికేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్ ఎంవి . నరసింహరావు ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ , ఫైనాన్స్ (ఏజిఎం) బిబత్స డిజిఎం (ఐఈడి) యోహాన్ , (సిఎంఓఏఐ) జనరల్ సెక్రటరీ ఉపేందర్ , ఇన్‌చార్జ్ హెచ్వోడి (సివిల్) కె. రాజారాం, ఏరియా ఎస్టేట్స్ ఆఫీసర్ బి. తౌర్య, , డిజిఎం (ఈఎం) ఏరియా వర్క్ షాప్ క్రిస్టోఫర్ మేనేజర్ (ఐటి) శేష శ్రీ , డివైపిఎం హరీష్ , సీనియర్ పిఓ, మజ్జి మురళి , అధికారులు, వివిధ విభాగాల హెచ్‌ఓడీలు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు జనరల్ మేనేజర్లకు ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఏకలవ్యుడు గురుభక్తికి, స్వయంకృషికి ప్రతీక: గుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్, జూలై 25 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో ఏకలవ్య జయంతి వేడుకలను శనివారం కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. పార్టీ ఆదివాసి విభాగం జిల్లా అధ్యక్షుడు కుతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ, ఏకలవ్యుడు గురుభక్తి, స్వయంకృషి, సంకల్పబలానికి ప్రతీక అని అన్నారు. విద్య ఎవరి సొత్తు కాదని, కష్టపడి సాధించాలనే తపన ఉంటే ఎలాంటి పరిస్థితులనైనా అధిగమించవచ్చని ఏకలవ్యుడి జీవితం చాటి చెబుతోందన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన వారిలోనూ అపారమైన ప్రతిభ ఉంటుందని, దానికి ఏకలవ్యుడే నిదర్శనమని పేర్కొన్నారు. ఆదివాసి ఎరుకల జాతికి చెందిన నిషాద్ తెగలో జన్మించిన ఏకలవ్యుడు స్వయంకృషితో విలువిద్యలో అపూర్వ నైపుణ్యాన్ని సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. ప్రతిభకు కులం, వర్గం, ఆర్థిక స్థితి అడ్డంకులు కాకూడదనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని చెప్పారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితమ్మ సమానత్వం, సామాజిక న్యాయం, విద్యా హక్కులు, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఆదివాసులు, ఎరుకల కులస్తులు ఇప్పటికీ రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వర్గాలకు తెలంగాణ రక్షణ సేన అండగా నిలుస్తుందని, భవిష్యత్తులో కవితమ్మ ముఖ్యమంత్రి అయితే ఆదివాసి ఎరుకల కులస్తులకు తగిన ప్రాధాన్యం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మ్యాకల తిరుపతి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అంకం శివరాణి, బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు శ్రీరాముల రమేష్, మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జి చెన్నమల్ల చైతన్య, ఆదివాసి విభాగం మహిళా నాయకురాలు కుతాడి రజిత, శివసారం రాజ్‌కుమార్, ఎస్సీ విభాగం సీనియర్ నాయకుడు చంటి శ్రీనివాస్, మడిపల్లి వినిత్, మ్యాక వినోద్, జంగా అపర్ణ సాగర్, దాసరి శైలజ, పల్లె శారద, లింగంపల్లి శ్రీనివాస్, ఎండి రజి, నగునూరి రమేష్, సమీరా, కౌశిక్, సుమలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో పోటా పోటీగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జులై 25 తెలంగాణ పత్రిక

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలు శనివారం వైరాలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగ ఖమ్మం జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాపా మురళీకృష్ణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 34 మంది డోనర్స్ రక్తదానం చేశారు. అనంతరం వైరా ఏసిపి సారంగపాణి నేతృత్వంలో ఏర్పాటు చేసిన బర్త్ డే కేకు ఎమ్మెల్యే కట్ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఎమ్మెల్యే జన్మదిన వేడుకల సందర్భంగా బాణాసంచా పేల్చి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అంతకుముందు ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులతో కలసి టాపు లేని జీపులో ఊరేగింపుగా వచ్చి కట్ల సంతోష్ ఏర్పాటు చేసిన బర్త్ డే కేక్ కట్ చేసి కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భ ంగా అక్కడున్న వారంతా ఉత్సాహంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, సూడా చైర్మన్ పువ్వాళ దుర్గాప్రసాద్, రాష్ట్ర మార్కెపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, ఏఎంసి చైర్మన్ బోళ్ళ గంగారావు, వైరా మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు సీలం శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపుడి రోశయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్లు గుమ్మా రోశయ్య, రత్నం, నాయకులు సీతారాములు, జువ్వాజి నాగరాజు, పమ్మి అశోక్, దాసరి దానియేలు, చెరుకూరి కిరణ్, పోలూరి సైదులు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా

-విద్యార్థుల సమిష్టి పోరాట విజయం.
-ప్రజా మద్దతుతో సాగిన పోరాటం బిజెపి కి చెంప పెట్టు.
-సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 25

సి జె పి పిలుపు మేరకు, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల సంరక్షణ కోసం సాగిన ఉద్యమం విజయం సాధించిదని, ఇది నియంతృత్వ ప్రభుత్వం పై విద్యార్థులు సాధించిన విజయం అని సిపిఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. ఈ పోరాటం లో పాల్గొన్న విద్యార్థులకు, మద్దతు ఇచ్చిన రాజకీయ పక్షాలకు, ప్రజాసంఘాల కు ప్రజాతంత్ర వాదులకు అభినందనలు తెలిపారు. నీట్ పేపర్ లీక్ విషయంలోనే కాకుండా మొత్తం విద్యా వ్యవస్థ లో మార్పులు రావాలని అందుకు చైతన్య వంతమైన పోరాటాలు అవసరం అన్నారు. విద్యా, వైద్యం ప్రభుత్వం అధీనం లో ఉండే విధంగా ప్రభుత్వ విధానాలలో మార్పులు చేయాలని కోరారు. ప్రజాస్వామ్యం లో ప్రజా భాగస్వామ్యం అవసరం అన్నారు. కాక్రోచ్ పార్టీ ఉద్యమాన్ని నీరు గార్చి, విచ్ఛిన్నకర దారులు వెతకటం కేంద్ర బిజెపి ప్రభుత్వం మానుకోవాలని హితవు పలికారు. గత 23 రోజులు గా సాగిన వాంకుచుక్ నిరాహార దీక్షలు ఎంతో సహనం తో సాగిందన్నారు. సిజెపి పార్లమెంట్ పిలుపు కూడా చాలా ప్రజాస్వామ్య యుతంగా సాగిందన్నారు. అందుకే ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకుందన్నారు. అటువంటి పోరాటాన్ని జీర్ణించుకోలేక కొన్ని శక్తులు విదేశీల జోక్యం ఉందని వక్ర భాష్యాలు చెప్పి పోరాటాన్ని తక్కువ చేయాలని చూస్తున్నారని ఇది సరైనది కాదని తెలిపారు.

# జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ గా చించాల ఉపసర్పంచ్



ముధోల్:25జూలై(తెలంగాణ పత్రిక)

నిర్మల్ జిల్లా ఉప సర్పంచ్ ల ఫోరం సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్‌గా ముధోల్ మండలంలోని చించాల గ్రామ ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్మల్ జిల్లా కేంద్రంలో జిల్లా ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరీ సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించగా సాయినాథ్ గౌడ్ ఎన్నికైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పీసర సాయినాథ్ గౌడ్ మాట్లాడుతూ.. నా పై నమ్మకం తో సోషల్ మీడియా ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ ,జిల్లా అధ్యక్షులు పొద్దుటూరి సంపత్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాద లు తెలిపారు.దీంతో ప్రజాసమస్య లతోపాటు, తన సహచర ఉప స ర్పంచుల సమస్యల పరిష్కారానికి అన్నివేళలా కృషి చేస్తానని అన్నారు. సోషల్ మీడియా ద్వారా చురుకుగా ఉంటూ ఉప సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికై తన వంతుగా పాటుపడతానని వెల్లడించారు.

## గోరంటాల గ్రామంలో ఎల్‌నినో పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జులై 25

రాజన్న సిరిసిల్ల జిల్లా గోరంటాల గ్రామంలో ఎల్‌నినో ప్రభావాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, భూగర్భ జలాల సంరక్షణ బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలపై అవగాహన సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల ప్రత్యేక అధికారి హనుమంతు మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశాలు ఉన్నందున రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. నీటిని ఆదా చేసే విధానాలను అనుసరిస్తూ బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేయడం ద్వారా భూగర్భ జలాలను సంరక్షించవచ్చని తెలిపారు మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ (ఎంఏఓ) రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక మరియు తక్కువ నీటి అవసరమున్న పంటలను ఎంచుకోవాలని సూచించారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే వర్షపు నీటిని సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి రైతు తమ బోర్‌వెల్‌ల వద్ద రీచార్జ్ నిర్మాణాలను ఏర్పాటు చేసుకోవాలని రైతులకు ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవసరమైన సాంకేతిక సూచనలు, సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి హనుమంతు, మండల వ్యవసాయ అధికారి, ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఏపీఓ, ఎంపీఓ, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలనిఅంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



కామారెడ్డి, జులై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

తెలంగాణ జన సమితి బీసీ సంఘం. తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు కుంభాల లక్ష్మణ్ యాదవ్ బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నీట్ పేపర్ లీకేజ్ కి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్రమంత్రి వెంటనే రాజీనామా చేయాలి అలాగే భవిష్యత్తులో జరిగే అన్ని అలాగే పేపర్ లీకేజీకి సంబంధం ఉన్న అందరి పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి రాబోయే రోజులలో ఏ పరీక్షల కైనా పకడ్బందీగా నిర్వహించాలని లీకేజీలకు తావు లేకుండా విద్యార్థులు ఆందోళన గురికాకుండా పరీక్ష నిర్వహించాలని కేంద్రాన్ని కోరడం జరుగుతుంది మరియు లీకేజీ కారణంగా మరణించిన 21 మంది విద్యార్థులకు వెంటనే కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించాలని శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు భారతదేశంలో ప్రతి ఒక్కరికి ఉందని శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందివిద్యార్థులపై కఠినంగా వ్యవహరించిన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యలు అణిచివేయవేయకుండా విద్యార్థులు చేస్తున్న ఆందోళన దానికి సంబంధించిన సమస్యలపై వెంటనే పరిష్కార మార్గం చూపాలని కేంద్ర ప్రభుత్వం కొరవడం జరుగుతుందిఏ ఈ కార్యక్రమంలో నాయకులు పూల్ సింగ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా చిన్నారుల కోసం నేడురక్తదాన శిబిరం

-గంప శశాంక్ జన్మదినం సందర్భంగా

-రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి ,జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుండి కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త,ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో గంప శశాంక్ జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమని తల సేమియా చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి రక్తదాతలు ముందుకు రావాలని అన్నారు. రక్తదాన శిబిరానికి సహకరిస్తున్న యువజన విభాగానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మాసాయిపేట మండలంలో భూ సర్వే--రీసర్వేపై అవగాహన సభ

-పోతాన్ శెట్టిపల్లి గ్రామంలో నిర్వహణ

-భూ యజమానులు సహకరించాలని అడిషనల్ కలెక్టర్ నాగేశ్ పిలుపు

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 25 (తెలంగాణ పత్రిక):





మాసాయిపేట మండల పరిధిలోని పోతాన్ శెట్టిపల్లి గ్రామంలో భూ సర్వే--రీసర్వేపై అవగాహన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ కలెక్టర్ నాగేశ్ ముఖ్య అతిథిగా హాజరై రైతులు, భూ యజమానులకు రీసర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోతాన్ శెట్టిపల్లి గ్రామంలో మొత్తం 154 సర్వే నంబర్లు, 124 ఖాతా నంబర్లు ఉన్నాయని తెలిపారు. గ్రామ పరిధిలో సుమారు 774 ఎకరాల భూమి ఉందన్నారు. ఇందులో అటవీ శాఖ, ప్రభుత్వ భూములు కలిపి దాదాపు 300 ఎకరాల వరకు ఉండవచ్చని, మిగిలిన 400 ఎకరాలకు పైగా భూమి వ్యవసాయ సాగు భూమిగా ఉందని వివరించారు. భూ సర్వే, రీసర్వే ద్వారా ప్రతి భూ యజమానికి భూమి హద్దులు స్పష్టంగా నమోదు అవుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. సర్వే నిర్వహణ సమయంలో రైతులు పూర్తి సహకారం అందించాలని, అవసరమైన భూ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియ భూ రికార్డులను పారదర్శకంగా, కచ్చితంగా రూపొందించేందుకు ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ బావయ్య, డివిజనల్ సర్వేయర్, ఆర్ఐ ధను సింగ్,సంబంధిత శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చింతలపేట హత్య బాధిత కుటుంబానికి న్యాయం జరిగేల చర్యలు తీసుకుంటాం

-ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

-బాధిత కుటుంబానికి ఎస్సీ ఎస్టీ చట్టం ప్రకారం అన్ని ప్రభుత్వ సహాయాలు అందించాలి

-నిందితులకు జీవిత ఖైదు పడేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టాలి

జగిత్యాల, జూలై 25 (తెలంగాణ పత్రిక):





మెట్పల్లి మండలం చింతలపేట గ్రామంలో హత్యకు గురైన కర్రె సునీత బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి న్యాయం జరిగేల అన్ని చర్యలు తీసుకోవాలని నిందితులకు చట్ట ప్రకారం జీవిత ఖైదు పడేల అధికారులు సమర్థవంతంగా వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ సమాజంలో ఇటువంటి ఘటనలకు ఏమాత్రం తావు ఉండకూడదని హత్య కేసు దర్యాప్తు పురోగతిపై సంబంధిత పోలీసు రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ చేపట్టి నిందితులకు జీవిత ఖైదు పడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధితురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారని వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం ప్రకారం అందాల్సిన పరిహారం పునరావాసం ఇతర ప్రభుత్వ సహాయాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గత వారం రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ బాధిత కుటుంబానికి తక్షణ సహాయంగా 4,12,500/- రూపాయల పరిహారం అందజేశారని తెలిపారు. అనంతరం క్షేత్ర పర్యటనలో ఉన్న జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, ఆర్.డి.ఓ నరసింహారావు డీఎస్పీ రాములు ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు ప్రవీణ్ నీలాదేవి రాంబాబు శంకర్ ఎస్సీ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ ఈడి ఎస్సీ కార్పొరేషన్ కిషోర్ తాశీల్దార్ నీత తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీలో నాణ్యత, ఖచ్చితత్వానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

-జిల్లా కలెక్టర్ & ప్రధాన జనగణన అధికారి ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,జులై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)







కామారెడ్డిజిల్లా జనగణన హ్యాండ్‌బుక్ తయారీ ప్రక్రియలో ప్రతి దశను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ, సమాచార సేకరణలో నాణ్యత, ఖచ్చితత్వం , పారదర్శకతను పాటించాలని జిల్లా కలెక్టర్, ప్రధాన జనగణన అధికారి ఆశిష్ సంగ్వాన్ సూచించారు. శనివారం కామారెడ్డి కలెక్టరేట్‌లో క్షేత్రస్థాయి సిబ్బందికి నిర్వహించిన ప్రత్యేక శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, జిల్లా జనగణన హ్యాండ్‌బుక్ జిల్లా సామాజిక, ఆర్థిక, భౌగోళిక, పరిపాలనా వివరాలకు ప్రామాణిక ఆధార గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. అందువల్ల ప్రతి సమాచారాన్ని సంబంధిత రికార్డులతో సరిపోల్చి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలని సూచించారు. శిక్షణలో అందించిన మార్గదర్శకాలను క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకుని, వాటిని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, రెవెన్యూ, ప్రణాళిక (ప్లానింగ్) తదితర శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులోగా నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. నాణ్యమైన సమాచారంతో జిల్లా జనగణన హ్యాండ్‌బుక్‌ను సకాలంలో సిద్ధం చేయడం ప్రతి అధికార బాధ్యత అని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, హైదరాబాద్‌కు చెందిన జనగణన అధికారి రమణ, సి.పి.ఓ రఘునందన్, సూపరింటెండెంట్ రాజేశ్వర్ తదితరులు పాల్గొని, సిబ్బందికి సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించి అవసరమైన సూచనలు చేశారు. అలాగే క్షేత్రస్థాయి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యస్‌డపిసి సెక్యూరిటీ సిబ్బందికి ముగిసిన ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతులు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 25





20-07-2026 నుండి సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాలనుండి వచ్చిన 29 మంది సెక్యూరిటీ సిబ్బందికి వారం రోజులపాటు జరిగిన 42వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ ఒ ఫైర్ ఫైటింగ్ శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమానికి యం. డి జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి యస్‌డపి.సి. ట్రైనింగ్ సెంటర్, కొత్తగూడెం నందు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యం.డి. జాకీర్ హుస్సేన్, ఏరియా సెక్యూరిటీ అధికారి/ ట్రైనింగ్ అధికారి మాట్లాడుతూ, ప్రతి యూనిఫాం సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై పూర్తి స్థాయి అవగాహన అవసరమని, అందులో భాగంగా యస్‌డపి.సి. విభాగములో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని, తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని, వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై బోధించడం జరిగినదని, అందుకోసం మెయిన్ హాస్పిటల్, మైన్స్ రెస్క్యూ స్టేషన్, భద్రాద్రి కొత్తగూడెం ఫైర్ స్టేషన్ నుండి ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగినదని, మనకు ఫస్ట్ ఎయిడ్ పై అవగాహన ఉంటే మన తోటి వారు ఆపదలో ఉన్నప్పుడు డాక్టర్ వద్దకు తీసుకు వెళ్ళే లోపు వారి ప్రాణాలను కాపాడవచ్చునని, మనం పని చేయు ప్రదేశాలలో అగ్ని ప్రమాదం సంభవించినపుడు వాటిని నివారించి సింగరేణి ఆస్తులను పరిరక్షించగలమని, మెరుగైన వృత్తి నైపుణ్యంతో, క్రమశిక్షణతో, నీతినిజాయితీతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సమాజాభివృద్ధికై సెక్యూరిటీ సిబ్బంది అందరూ పాటుపడాలని తెలిపారు. జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు సెక్యూరిటీ సిబ్బందిచే నిత్యావసర సరుకులను వితరణ గావించారు. కోర్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరచిన డి.సతీష్ కుమార్, ఎం ఏ ఎం హెచ్ జోసెఫ్ కు బహుమతి ప్రదానం గావించారు. డి. నారాయణ రెడ్డి, ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ వందనసమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో కె.రాజనర్సు, జూనియర్ ఇన్స్ట్రక్టర్, ట్రైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా బోనాల పండుగ-గోరింటాకు సంబరాలు

తానూర్: 25జూలై (తెలంగాణ పత్రిక)

మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలో శనివారం బోనాల పండుగ--గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పండుగ ప్రాధాన్యం తెలిపేలా సంప్రదాయ దుస్తుల్లో సందడి చేస్తూ ఒకరికొకరు గోరింటాకు చేతులకు పెట్టుకున్నారు.బోనాలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపు చేపట్టి, నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించారు. విద్యార్థుల పాటలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు బోనాల పండుగ ప్రాముఖ్యత





తెలంగాణ సంస్కృతి సంప్రదాయల గురించి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హాజరేశంకర్,భుమన్నయాదవ్, మాధవరావు, సుదర్శన్, రజనీకాంత్, శిరీష్ కూమార్,పీఈటి లక్ష్మణ్, సుజాత దేవి, లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ భర్త పెత్తనంపై వార్డు సభ్యుల తిరుగుబాటు

కామారెడ్డి, జులై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహిళల రాజకీయ సాధికారత కోసం రాజ్యాంగం గ్రామపంచాయతీల్లో కల్పించిన రిజర్వేషన్లు అభాసు పాలవుతున్నాయి. గ్రామ పరిపాలనలో మహిళలు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేలా చట్టాలు రూపొందించినా అధికారులు తూట్లు పొడిచారు. అందుకే ఆ లక్ష్యానికి విరుద్ధంగా కొన్నిచోట్ల మహిళా సర్పంచ్ స్థానంలో ఆమె భర్తలే అధికారం చెలాయిస్తున్నారనే ఆరోపణలు తరచూ వినిపిస్తున్నాయి. తాజాగా కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా గ్రామ సర్పంచ్ భర్త జోక్యం అధికమైందని ఆరోపిస్తూ వార్డు సభ్యులు మండల, జిల్లా స్థాయి అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం చర్చనీయాం



శమైంది.

**చిట్యాల శివారులో ఏరులై పారుతున్న తాగునీరు పట్టించుకునే వారే లేరా**

వార్డు సభ్యుల ఆరోపణలు ఫిర్యాదు పత్రం ప్రకారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఛాంబర్ ను ఏర్పాటు చేసుకుని సర్పంచ్‌కు బదులుగా ఆమె భర్త కూర్చొని పరిపాలన నిర్వహిస్తున్నారు. భర్తతో పాటు ఆమె ఇద్దరు కుమారులు కూడా అజమాయిషీ చేస్తున్నారు. గ్రామంలోని పనులు, నిర్ణయాలు, బిల్లులు, అధికారులతో సమావేశాలు అన్నీ ఆయనే చూసుకుంటున్నారు. గ్రామపంచాయతీ సమావేశాల్లో కూడా సర్పంచ్ భర్తే నిర్ణయాలు తీసుకుంటున్నారు. తన సొంత నిధులతో తాగు నీటి కోసం బోరు వేయించినట్టు పత్రికా ప్రకటనలు ఇచ్చి ప్రస్తుతం పంచాయతీ నిధులు తీసుకోవడానికి ఎం బి చేయిస్తున్నారు. వార్డు సభ్యుల అభిప్రాయాలను పట్టించుకోవడం లేదని, తమకు పరిపాలనా విషయాలేమీ తెలియడం లేదని ఫిర్యాదులో వివరించారు.

# సీ పీ ఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ ని పునరుద్ధరించాలి

**-ఉద్యోగుల పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కారించాలి**

పెద్దపల్లి, ప్రతినిధి జూలై 25 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ నాన్-గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ (టీ ఎన్ జి ఓ ఎస్ )పెద్దపల్లి జిల్లా (2026--29) తొలి కార్యవర్గ సమావేశం శనివారం ఐఎంఎ హాల్, ఐడీఓసీ సమీపంలో జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు, అన్ని యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొంకూరి శంకర్ మాట్లాడుతూ, సంచలనాత్మక నిర్ణయాలతో ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ఉద్యోగులకు ఎలాంటి చెల్లింపులు లేకుండానే కోటి రూపాయలు ఆ పైన ప్రమాద భీమా సౌకర్యం కల్పించడమే కాకుండా, ఉద్యోగులకు ఈ ఎచ్ ఎస్ స్కీం ని ప్రవేశ పెట్టి ఎన్నో ఉద్యోగ కుటుంబాలకు భరోసా ఇస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సీ పి ఎస్ రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం ద్వారా, మానసికంగా, ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీ పి ఎస్ ఉద్యోగులకు మేలు చేకూర్చాలని, అలాగే ఆంక్షలులేని ఈ ఎచ్ ఎస్ విధానాన్ని రూపొందించి ఉద్యోగులకు సులువైన వైద్య



సేవలు అందించాలని, చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పీఆర్సీ, డీఏ, పెండింగ్ బిల్లులను విడుదల చేస్తూ, మిగతా ఉద్యోగ సమస్యలను కూడా పరిష్కరించాలని తద్వారా ఉద్యోగ సంఘాల పక్షాన నిలిచి అక్కున చేర్చుకోవాలని టీఎన్జీఓ సంఘం , పెద్దపల్లి పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఉద్యోగుల ప్రయోజనాలే సంఘానికి ప్రథమ ప్రాధాన్యత అని, ప్రతి సభ్యుడు సంఘ బలోపేతానికి భాగస్వామి కావాలని, సంఘ బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించి, ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నారు. అలాగే ల్లా వ్యాప్తంగా ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హెల్త్ స్కీమ్‌పై అవగాహన కల్పిస్తూ, అవసరమైన సూచనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని , సంఘ భవిష్యత్ కార్యాచరణపై కూడా సభ్యులు తమ విలువైన సూచనలు అందించగా, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, సేవా సమస్యల పరిష్కారమే సంఘ ప్రధాన లక్ష్యమని సమావేశం స్పష్టం చేసింది. జిల్లా ప్రధాన కార్యదర్శి అయిరెడ్డి సందీప్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దుతూ ప్రతి ఉద్యోగి సమస్య పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యవర్గ సభ్యులందరూ సమన్వయంతో పనిచేసి సంఘ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ అనిత రెడ్డి , కోశాధికారి కొమురయ్య, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, స్వప్న కుమారి, సంయుక్త కార్యదర్శులు ప్రవీణ్, శ్రీధర్, రమేష్, సౌమ్య , ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి, పబ్లిసిటీ సెక్రటరీ నిశాంత్ రావు, కార్యవర్గ సభ్యులు శిల్పారెడ్డి , స్వప్న, శివధర్మతేజ, ముస్తఫా, నామినేటెడ్ సభ్యులు రాజారత్నం, సంపత్, శ్రీనివాస్, పెద్దపల్లి అర్బన్ యూనిట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి రూరల్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు అమరేందర్ రెడ్డి, ప్రేమ్ సాగర్, రామగుండం యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, సరిత, సుల్తానాబాద్ యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు భాగ్యమ్మ, రాజిరెడ్డి , మంథని యూనిట్ అధ్యక్షుడు శంకర్ లు పాల్గొన్నారు.

# నేడు కార్గిల్దివస్,అమర సైనికుల త్యాగాలుగుర్తు చేసుకొనే రోజు

**-లెక్చరర్ఉమాశేషారావు**

కామారెడ్డి, జూలై25 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కార్గిల్ విజయ్ దివస్ కేవలము ఒక విజయోత్సవం కాదు అమర సైనికులు స్ఫూర్తి మరియు జ్ఞాపకం.న్యూ ఢిల్లీ లోని జాతీయ యుద్ధ స్మారకం ,కార్గిల్ లోని ద్రాస్ వార్ మెమోరియల్ వద్ద ప్రతి సంత్సరం దేశ ప్రధాని,త్రివిధ దళ అధిపతులు నివాళులు అర్పిస్తారు.కార్గిల్ యుద్ధ నేప థ్యాన్ని గమనిస్తే 1999 మే జూలై మధ్యకాలంలో లడక్ లోని కార్గిల్ ప్రాంతంలో నియం త్రణ రేఖ వెంబడి యుద్ధం జరి గింది భూభాగాన్ని రహస్యంగా ఆక్రమించు కున్నారు. భారత సైన్యం ఆపరేషన్ విజయ్ చేప ట్టి శత్రువులను తిప్పికొట్టండి ఎత్తైన మంచుకొండల పై ము ఖాముఖి పోరాడి శత్రువులను తరిమికొట్టా రుభారతీయ సైని కులు ప్రతికూల పరిస్థితుల్లో విరోచితమైన పోరాటం చేశా రు. శత్రువులు ఎత్తైన కొండల పై బంకర్ నిర్మించుకొని సురక్షి తంగా ఉన్నారు. భారత సైని కులు కింద నుండి పైకి వెళ్తూ పోరాడాల్సి వచ్చింది అత్యంత ప్రమాదకరమైనపరి స్థితివైమానిక దళం శత్రువుల బంకర్లపై దాడులు చేసింది. శత్రువుల కంటికి కనబడకుండా ఉండ డానికి మన సైనికులు రాత్రి వేళలో మైనస్ డిగ్రీల చలిలో పర్వతాలను అధిరోహించి పోరాటం చేశారు యుద్ధంలో ఎందరో యువ సైనికులు అసా ధారణమైనధైర్యా న్నిప్రదర్శించారు. వారిలోని కొందరుప్రము ఖులుగ్రెనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్ మరియు రైపిల్ మ్యాన్ సంజయ్ కుమార్



వీరు కూడా తమ ప్రాణాలను ఘనం గా పోటీ పోరాడి పరమవీర చక్ర పురస్కారాలు అందుకు న్నారు.కెప్టెన్ విక్రమ్ బత్రా జ మ్మూకాశ్మీర్ రైఫిల్స్ అమరవీ రుడు పాయింట్ 5140, పా యింట్ 4875 శిఖరలను చే జిక్కించునుటలో కీలక పాత్ర పోషించారు ఆయన ఉపయో గించిన సక్సెస్ సిగ్నల్ యే దిల్ మాంగే మోర్ దేశవ్యాప్తంగా మారుమోగిందిగ్రనేడియర్ యోగేంద్ర సింగ్ యాదవ్ టైగర్ హిల్స్ అక్రమంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించారు బుల్లెట్లు తగిలిన ఒంటరిగానే శత్రువుల బంకర్లపై దాడి చేసి ముగ్గురు పార్క్ సైనికులను హతమార్చారు ఈయన అ త్యంత పిన్నవస్కులైన పరమ వీరచక్ర గ్రహీతరైఫిల్ మ్యాన్ సంజయ్ కుమార్జమ్మూకాశ్మీర్ రైస్ ఫ్లాట్ ఆఫ్ ప్రాంతాన్ని స్వా ధీనం చేసుకోవడంలో అద్భు తమైన సేవ చూపించారు.శత్రు వుల ఆటోమేటిక్ లాక్కొని దాంతోనే వారిని ఎదుర్కొని బంకర్ ను క్లియర్



చేశారు. దా దాపు 527 మంది భారతీయ సైనికులు వీరమరణం పొందా రు. కార్ విల్ విజయ్ దివాస్ మనకు కొన్ని ముఖ్యమైన విషయాలు గుర్తు చేస్తుంది. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుల పట్ల కృతజ్ఞతలు పెంచుతుంది దేశ సరిహద్దుల రక్షణలో ఎల్లప్పుడూ అప్రమ త్తంగా ఉండాలని గుర్తు చేస్తుం ది. కష్ట కాలంలో దేశ ప్రజలం దరూ సైన్యానికి అండగా నిల బడాలని సందేశాన్ని ఇస్తుంది విద్యార్థులు ఇటువంటి సైని కుల స్ఫూర్తిని తీసుకొని ఆర్మీ లోని వివిధ దళాల్లో చేరి ఉ ద్యోగ అవకాశం తో పాటు దేశ రక్షణలో కీలక భూమిక పోషిం చే అవకాశం దొరుకుతుంది సైనికులు సాధించిన విజయం అసమాన్యమైంది ప్రతి భారతీ యుని మదిలో ఆనందంతో పాటు సైనికుల త్యాగాలను గుర్తుచేసుకునే ఒక చారిత్రక రోజుగా మిగిలిపోయింది.

## విద్యార్థుల ఐక్యతకు దక్కిన చారిత్రాత్మక విజయం

**-ఏఐపీఎస్ యూ జిల్లా కార్యదర్శి గడపాలే పరమేష్**




ముధోల్:25జూలై(తెలంగాణ పత్రిక)

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంపై ఏఐపీఎస్ యూ జిల్లా కార్యదర్శి గడపాలే పరమేష్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సి బాలికల వసతి గృహంలో ఏఐపీఎస్ యూ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీట్లను పంచిపెట్టి విజయోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజికీ నిరసనగా విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నెల రోజులుగా కొనసాగుతున్న శాంతియుత పోరాటానికి ఫలితం దక్కిందన్నారు. నీట్ పేపర్ లీకేజీ తో లక్షలాది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఈ విజయం విద్యార్థి ఉద్యమ చరిత్ర లో ఒక మైలురాయిగా నిలిచిపోయిందన్నారు.విద్యా వ్యవస్థలో విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరిగిన ఏఐపీఎస్ యూ వెన్నుంటుందన్నారు. ఈ సంబరాల్లో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు గోల్‌మాల్

**-అగ్రికల్చర్ఏఈఓ సస్పెన్షన్**

కామారెడ్డి , జులై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అన్నదాతలకు భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ పథకంలో అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. రైతు ఖాతాకు చేరాల్సిన నిధులను దారి మళ్లించిన వ్యవహారంలో ఏఈఓపై వేటు పడింది. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలంలోని షేర్ శంకర్ తండాకు చెందిన కాట్రోత్ కిషన్ అనే రైతుకు రావాల్సిన రైతు భరోసా నిధుల అతని ఖాతాలో పడకపోవడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందడంతో ఈ వ్యవహారం బయటపడింది. దీనిపై సమగ్ర విచారణ చేపట్టిన జిల్లా వ్యవసాయ శాఖ.. సుమారు రూ. 90 వేల పైచిలుకు నిధులు ఏఈఓ ఖాతాకు మళ్లినట్లు గుర్తించి నిర్ధారించింది. ఈ నివేదిక ఆధారంగా ఏఈఓ మౌనికను సస్పెండ్ చేస్తూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, ఏఈఓ సస్పెండ్ అయిన విషయం వాస్తవమేనని రాజంపేట ఏఓ జ్యోత్స్న తెలిపారు. కాగా, జిల్లా అధికారుల నుంచి సస్పెన్షన్‌కు సంబంధించిన అధికారిక ఉత్తర్వులు మాత్రం తమకు ఇంకా రాలేదని మండల వ్యవసాయ అధికారి జ్యోత్స్న స్పష్టం చేశారు.

## బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రాగం అర్జున్‌కు ఎంపీ ఈటల రాజేందర్ ఘన సన్మానం



మేడ్చల్ జులై 25 తెలంగాణ పత్రిక.

మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా నూతనంగా బీజేవైఎం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన రాగం అర్జున్‌కు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ శాలువాతో సత్కరించి రాగం అర్జున్‌ను అభినందించారు. యువతలో సేవా భావాన్ని పెంపొందిస్తూ, భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. మేడ్చల్ జిల్లాలో యువతను సమన్వయం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాగం అర్జున్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీ ఈటల రాజేందర్ మార్గదర్శకత్వంలో పార్టీ సిద్ధాంతాల ప్రచారం, యువత సమస్యల పరిష్కారం, ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీను, మాజీ జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, బీజేపీ, బీజేవైఎం జిల్లా, మండల, శక్తికేంద్ర, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని రాగం అర్జున్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## బీ.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీగా డిగ్రీ కళాశాల



ముధోల్:25జూలై(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం(అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ)గా ఎంపికైందని కళాశాల ప్రిన్సిపాల్ కర్రోల్ల బుచ్చయ్య తెలిపారు. శనివారం భైంసా పట్టణంలోని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కు మర్యాదపూర్వకంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు కలిశారు. దీంతో కళాశాల మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కర్రోల్ల బుచ్చయ్య, కోఆర్డినేటర్ డా. పవన్ పాండే, అధ్యాపకులు డా. సంజీవ్ కుమార్ లు మాట్లాడుతూ.. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కేంద్రం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. ఈ అధ్యయన కేంద్రం ఏర్పాటుతో ముధోల్ పరిసర ప్రాంతాలు విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు సహకరించిన ముధోల్ ప్రజలు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆషాఢ తొలి ఏకాదశి సందర్భంగా వేములవాడ దేవస్థానంలో వైభవంగా అభిషేకాలు

-అఖండ భజనలు, భక్తి సంగీత కార్యక్రమాల్ను






సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆషాఢ తొలి ఏకాదశి సందర్భంగా శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అలాగే శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామివారి (ఆవాహిత దేవతామూర్తులకు) పంచోపనిషత్ మంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం 6.45 గంటల నుండి స్వామివారి ఆలయంలో మహాపూజను ఏకాంతంగా నిర్వహించారు. అదేవిధంగా, శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారితో పాటు అనుబంధ పరివార దేవతలకు పంచోపనిషత్ మంత్రాలతో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. తొలి ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా జూలై 25వ తేదీ ఉదయం 6.00 గంటల నుండి జూలై 26వ తేదీ ఆదివారం ఉదయం సుప్రభాత సేవ వరకు అఖండ భజన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించబడును. ఈ అఖండ భజన, వివిధ ప్రాంతాలకు చెందిన, కళాకారుల బృందాలు పాల్గొని భక్తి భజన చెస్తూ భక్తులను అలరించారు. కార్యక్రమంలో పాల్గొన్న భజన చేయు.

## విద్యార్థుల పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

-మాల సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు గంపల శివకుమార్.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది జూలై 25:



నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల పోరాట విజయమని మాల సామాజిక న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షుడు గంపల శివకుమార్ పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గత కొన్ని రోజులుగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, వామపక్ష విద్యార్థి సంఘాలు చేపట్టిన ఉద్యమాలు కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చాయని అన్నారు. విద్యార్థుల ఆందోళనల ఫలితంగానే మంత్రి రాజీనామా జరిగిందని పేర్కొన్నారు. పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, పరీక్షా వ్యవస్థపై నమ్మకం దెబ్బతిన్నదని అన్నారు. లీకేజీలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే ఇటువంటి ఘటనలను అరికట్టవచ్చని సూచించారు. నీట్ పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పెంపొందించాలని, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులను ఏకం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో మరిన్ని ఉద్యమాలు కొనసాగిస్తామని గంపల శివకుమార్ తెలిపారు.

# బీజేపీ కౌన్సిలర్లపై చర్యలు తీసుకోవాలి

-బీజేపీ కౌన్సిలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి

కామారెడ్డి, జులై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశాల్లో అసభ్యకరంగా ప్రవర్తిస్తున్న బీజేపీ కౌన్సిలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం అదనపు కలెక్టర్ ఎన్వై గిరికి వినతిపత్రం అందజేశారు.

**సమావేశాలకు అడ్డు పడుతున్నారు**

ఛైర్పర్సన్ మాట్లాడుతూ బీజేపీ కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశాలు సజావుగా సాగనివ్వడం లేదన్నారు. ప్రజారోగ్యం, మౌలిక వసతులు, పారిశుధ్యం వంటి ముఖ్య అంశాలపై చర్చ జరగాల్సిన సమావేశాలు బీజేపీ కౌన్సిలర్ల అనుచిత ప్రవర్తనతో అస్తవ్యస్తంగా మారుతున్నాయని ఆరోపించారు. సమావేశాల్లో దొంగ ఎజెండా అంటూ అసభ్య పదజాలం వాడుతున్నారని, దుర్భాషలాడుతూ.. భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. మున్సిపల్ చట్టం, నిబంధనలను ఉల్లంఘిస్తూ ప్రవర్తిస్తున్నారని, దీనివల్ల అభివృద్ధి పనులు, నిధుల వినియోగంపై సరైన చర్చ జరగడం లేదని తెలిపారు. తెలంగాణ పురపాలక చట్టాన్ని గౌరవించకుండా కౌన్సిలర్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తున్నారని, సభ ఆస్తులను, అధికారిక పత్రాలను ధ్వంసం చేస్తున్నారని పేర్కొన్నారు. పాలనాపరంగా కూడా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సమావేశాల వీడియో రికార్డులను పరిశీలించి తప్పు చేసిన కౌన్సిలర్లపై చట్ట ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, మున్సిపల్ సమావేశాలు ఎలాంటి ఆటంకం లేకుండా సజావుగా సాగేందుకు తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరా రు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ఖమ్మం జిల్లా ప్రతినిధి: జూలై 26 తెలంగాణ పత్రిక



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని, అవసరమైన మందుల నిల్వలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, ల్యాబ్ పరీక్షల నివేదికలు త్వరితగతిన అందించి రోగులకు సమయానికి చికిత్స అందించాలని, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు రఘునాథపాలెం మండలం మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన, వైద్య సేవలు అందించేందుకు అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగేలా సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచించారు. క్యాజువాలిటీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. రోగులకు మందులు, పరీక్షలు, చికిత్సలు సకాలంలో అందుతున్నాయా అని ఆరా తీశారు. ఆసుపత్రిలోని ఔషధ నిల్వల గదిని పరిశీలించిన కలెక్టర్, అత్యవసర మందులతో పాటు సాధారణంగా వినియోగించే అన్ని రకాల మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా పటిష్టమైన నిల్వల నిర్వహణ చేపట్టాలని సూచించారు. మందుల కొరత కారణంగా ఒక్క రోగి కూడా ఇబ్బంది పడకుండా ముందస్తు ప్రణాళికతో స్టాక్ ఉంచుకోవాలని సూచించారు. రోగులకు అవసరమైన అన్ని రకాల వైద్య సేవలు ఒకే చోట అందేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యానికి తావివ్వకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు, రోగులు కూర్చునే ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నమ్మకమైన ఆరోగ్య సేవ కేంద్రాలుగా మారాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులపై ఆధారపడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి ప్రత్యేక వైద్య విభాగానికి సంబంధించిన సేవలు, వైద్యుల అందుబాటు రోజులు, పరీక్షల వివరాలు, చికిత్స విధానాలు, మందుల నిల్వల సమాచారం ఆసుపత్రి ఆవరణలో స్పష్టంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో రఘునాథపాలెం తహసీల్దారు శ్వేత, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నాయకుల ధర్నాల ఫలితంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా

-జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్

ముధోల్:జూలై25(తెలంగాణ పత్రిక)



నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు,ప్రశ్నాపత్రం లీకేజీ అంశంపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నాలు, ఆందోళనలు, నిరసన కార్యక్రమాల ఫలితంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం విద్యార్థుల విజయమని నిర్మల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతన్న యాదవ్ పేర్కొన్నారు. ముధోల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడిన కేంద్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచే డిమాండ్ చేస్తోందన్నారు. దేశవ్యాప్తంగా విద్యార్థులకు న్యాయం చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేయడంతో కేంద్ర ప్రభుత్వం ఒత్తిడికి లోనై విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాల్సి వచ్చిందన్నారు. ఈ పరిణామం కాంగ్రెస్ పార్టీ సాధించిన రాజకీయ విజయం కంటే, విద్యార్థుల న్యాయం కోసం సాగిన పోరాటానికి లభించిన విజయంగా భావించాలని ఆయన పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో పారదర్శకత, విశ్వసనీయతను పునరుద్ధరించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్, బషీర్,ఏజాజోఉద్దీన్,మండల అధ్యక్షులు సాపేవార్ కిష్టయ్య కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తొలి ఏకాదశి పర్వదినాన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు







మిర్యాలగూడ ప్రతినిధి//జులై 25:(తెలంగాణ పత్రిక):-

తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు దేవాలయాల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి సతీమణి మాధవి తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం దామరచర్ల మండలం వాడపల్లి లోని ప్రసిద్ధ శ్రీ మీనాక్షి అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలి మరియు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలను సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, నియోజకవర్గంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి స్వామివారిని ప్రార్థించారు. అనంతరం దేవాలయాల్లో నిర్వహించిన అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో దంపతులు పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. భక్తులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ తొలి ఏకాదశి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మేడిపల్లి సత్యం గారిపై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

-నాగుల వంశీ గౌడ్ హెచ్చరిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక



చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నాగుల వంశీ గౌడ్ హెచ్చరించారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ఎమ్మెల్యేపై బురద చల్లే ప్రయత్నాలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. గత పదేళ్ల పాలనలో బెదిరింపులు, అక్రమ కేసులు, దాడులు, కబ్జాలు, కమిషన్ల రాజకీయాలు ప్రజలు ప్రత్యక్షంగా చూశారని, ఆ విషయాలను చొప్పదండి ప్రజలు మరచిపోలేదని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకం, రేషన్ వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, ఈ అభివృద్ధిని ఓర్వలేక కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఎవరైనా వ్యక్తిగతంగా తప్పు చేస్తే చట్టం తన పని తాను చేస్తుందని, అలాంటి ఘటనలకు ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం లేదా ఆయన కార్యకర్తలను అనవసరంగా ముడిపెట్టడం సరికాదన్నారు. ఎమ్మెల్యే ప్రజల మద్దతు మాత్రమే ఉందని, ప్రజల కోసం పనిచేసే కార్యకర్తలే ఆయన బలమని చెప్పారు. ఇకపై నిరాధార ఆరోపణలు చేసి చొప్పదండి అభివృద్ధికి ఆటంకం కల్పించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన విధంగా సమాధానం ఇస్తారని నాగుల వంశీ గౌడ్ హెచ్చరించారు.

# గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీలను ఏకం చేసేందుకే బెంగళూరులో జాతీయ ఓబీసీ మహాసభ

-బీసీ రిజర్వేషన్లు లేని మహిళా బిల్లు,డీ లిమిటేషన్ వద్దు
-వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసీ బిల్లు పెట్టాల్సిందే
-జాతీయ ఓబీసీ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ లో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ హెచ్చరిక



మిర్యాలగూడ ప్రతినిధి//జులై 25:(తెలంగాణ పత్రిక ):-

దేశంలో సగభాగానికి పైగా ఉన్న బీసీల హక్కుల సాధన కోసం కోట్లాదిమంది బీసీలను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏకం చేసి గల్లీ నుండి ఢిల్లీ వరకు బీసీ ఉద్యమ జ్వాలను రగిలిస్తామనీ బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. నేడు పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఆగస్టు 7న బెంగళూరులో జరిగే జాతీయ ఓబీసీ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిసి ఉద్యమాన్ని విస్తరించడానికి ఆగస్టు ఏడో తేదీన ప్రతి సంవత్సరం జాతీయ ఓబీసీ మహాసభలను ప్రతి రాష్ట్రంలో నిర్వహిస్తున్నామని, ఇప్పటికే ఢిల్లీ, ముంబై, నాగపూర్, హైదరాబాద్, తిరుపతి, అమృత్ సర్, గోవా లో నిర్వహించి ఈసారి బెంగుళూరులో నిర్వహిస్తున్నామన్నారు, బెంగళూరులో నిర్వహించే ఈ సభకు దేశం నలుమూలల నుండి వేలాదిమంది ఓబీసీ ప్రతినిధులు హాజరవుతున్నట్లు ఆయన వెల్లడించారు. దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగణన చేపట్టాలని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోట కల్పించాలని జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు పెంచాలని, చట్టసభలలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలనే ప్రధాన డిమాండ్ లపై జాతీయ సమావేశంలో చర్చించి భవిష్యత్ రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తామని ఆయన తెలిపారు. ముఖ్యంగా ప్రస్తుతం నడుస్తున్న వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం డిలిమిటేషన్ మరియు మహిళా బిల్లును పార్లమెంట్ లో ఆమోదించుకోవాలని చూస్తుందని, బీసీల రాజకీయ రిజర్వేషన్లు కల్పించకుండా మహిళా బిల్లు, డిలిమిటేషన్ బిల్లును పెట్టిన, ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో వ్యతిరేకించి ఆమోదించకుండా అడ్డుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ వలన బీసీలకు ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేదని, కేవలం అగ్రకులాల రాజకీయ ప్రయోజనాల కోసమే మహిళా బిల్లు డీలిమిటేషన్ బిల్లును తీసుకొస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ పట్టణ కన్వీనర్ బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య రజక, బీసీ జేఏసీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు గుండెబోయిన నాగేశ్వరావు యాదవ్, బీసీ యువజన సంఘం పట్టణ కార్యదర్శి దోనేటి శేఖర్ ముదిరాజ్ బీసీ మహిళ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, బీసీ మహిళ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు సందేనాబోయిన జయమ్మ ఎస్సీ మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్ర ఉమా, బీసీ యువజన సంఘం నాయకులు ఎస్ పి నాయుడు, బంటు సైదులు ముదిరాజ్, బీసీ విద్యార్థి సంఘం పట్టణ కార్యదర్శి నక్క నాగరాజ్, రజక సంఘం నాయకులు గుండెపురి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెరిక అంజయ్య, కిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వేములవాడలో ఘనంగా ప్రారంభమైన విశ్వ హిందూ పరిషత్ ప్రాంత వర్షారంభ సమావేశాలు

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక

విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే రెండు ప్రాంతీయ సమావేశాలలో భాగంగా ప్రాంత వర్షారంభ సమావేశాలు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సమావేశాలకు ముందు గోమాత పూజనుభక్తిశ్రద్ధలతోనిర్వహించారు. అనంతరంవేదమంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమం నిర్వహించి, భారతమాత చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి సమావేశాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వ హిందూ పరిషత్ జాతీయ సంయుక్త కార్యదర్శి శ్రీ కోటేశ్వర శర్మ , క్షేత్ర ప్రముఖ్ శ్రీ గుమ్మల సత్యం , ప్రాంత అధ్యక్షులు శ్రీ నరసింహమూర్తి , ప్రాంత కార్యదర్శి శ్రీ లక్ష్మీనారాయణ , జిల్లా అధ్యక్షులు శ్రీ ఇనుగంటి మధుసూదన్ రావు , తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర, జిల్లా స్థాయి బాధ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీ గడప కిషోర్ రావు, నాగుల రాములు గౌడ్, వేములవాడ పట్టణ కమిటీ అధ్యక్షులు



శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి గోపాల్, ఉపాధ్యక్షులు చేకూర్తి నవీన్, తోట అజయ్, సభ్యులు రాజేష్, బాలకృష్ణ పాల్గొన్నారు. అలాగే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, ప్రపంచంలో అత్యంత ప్రాచీనమైన, గొప్ప కుటుంబ వ్యవస్థ హిందూ కుటుంబ వ్యవస్థేనని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సనాతన ధర్మం కుటుంబ విలువలు, పరస్పర గౌరవం, ధార్మిక జీవన విధానానికి ప్రతీక అని వివరించారు. గోమాత విశిష్టతను వివరిస్తూ, భారతీయ సంస్కృతిలో గోమాతకు ఉన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సామాజిక ప్రాధాన్యతను ప్రతి హిందువు తెలుసుకొని గో సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా హిందూ సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లపై చర్చిస్తూ, మతమార్పిడులు, లవ్ జిహాద్ వంటి అంశాలపై సమాజంలో అవగాహన పెంపొందించి, చట్టబద్ధమైన మార్గాల్లోవాటినిఎదుర్కోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. హిందూ దేవాలయాల పరిరక్షణ, హిందూ ధార్మిక సంప్రదాయాల పరిరక్షణ, సంస్కృతి పరిరక్షణ, సేవా కార్యక్రమాల విస్తరణ, హిందూ సంఘాల బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలనిపిలుపునిచ్చారు. ప్రాంత వర్షారంభ సమావేశాల్లో రాబోయే కార్యాచరణ, సంస్థ విస్తరణ, సేవా కార్యక్రమాలు, ధర్మరక్షణ, సామాజిక సమరసత, యువతలో జాతీయ భావన పెంపొందించే అంశాలపై విస్తృతంగాచర్చలు జరిగాయి. ఈ ప్రాంత వర్షారంభ సమావేశాలు విజయవంతంగాప్రారంభమైనట్లు నిర్వాహకులు తెలిపారు.

# మేడిపల్లి సత్యం అనుచరులను అదుపులో పెట్టుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
-బీఆర్ఎస్ నాయకులపై దాడులు ఆపకపోతే ప్రతిస్పందన తప్పదని హెచ్చరిక

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం అనుచరులు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరోపించారు. బోయినపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అధికార దుర్వినియోగంతో ప్రతిపక్ష కార్యకర్తలను వేధిస్తున్నారని విమర్శించారు. బోయిన పల్లి మండలంలో బీఆర్ఎస్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక బెదిరింపులకు దిగుతున్నారని ఆయన అన్నారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు తొంటి మధుకర్ కేసీఆర్, కేటీఆర్, రైతుల సమస్యలు, సాగునీటి అంశాలపై వాట్సాప్ స్టేటస్ పెట్టినందుకే ఎమ్మెల్యే పీఆర్ఓ మల్యాల విశ్వనాథం ఫోన్ చేసి అసభ్య పదజాలంతో దూషించడంతో పాటు, మళ్లీ పోస్టులు పెడితే చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. చొప్పదండి నియోజకవర్గంలోని పలు మండలాల్లో కాంగ్రెస్ నాయకులు రౌడీయిజానికి పాల్పడుతున్నారని ఆరోపించిన రవిశంకర్, మల్యాల మాజీ సర్పంచ్ శేఖర్ ముదిరాజ్ ఇంటిపై జరిగిన దాడి, కొడిమ్యాల మండలం రామకృష్ణాపూర్ ఘటనలను ఉదాహరణగా ప్రస్తావించారు. ఈ ఘటనలన్నీ అధికార పార్టీ అండతోనే జరుగుతున్నాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం తన అనుచరులను అదుపులో పెట్టుకోవాలని, బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు, బెదిరింపులు కొనసాగితే తాము కూడా తగిన విధంగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమాన్ని అహింసా మార్గంలో నడిపిన తమ సహనాన్ని పరీక్షించవద్దని, రెచ్చగొట్టే చర్యలు కొనసాగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. అలాగే, బీఆర్ఎస్ నాయకులను అనవసరంగా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి బైండోవర్ కేసుల పేరుతో వేధించడం మానుకోవాలని పోలీసులను కోరారు. మధుకర్‌ను బెదిరించిన వారిపై ఇప్పటికే ఫిర్యాదు చేశామని, పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక పోలీసులు స్పందించకపోతే జిల్లా ఎస్పీని కలిసి న్యాయం కోరడంతో పాటు, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగిస్తామని సుంకె రవిశంకర్ స్పష్టం చేశారు.

# పిఎంఆర్ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడింగ్ మేనేజర్ తాడూరి మహేష్

-లక్ష్మి వారు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ కు విరాళం అందజేత



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక

పిఎంఆర్ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడింగ్ మేనేజర్ తాడూరి మహేష్- లక్ష్మి వారు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ కు గురు పౌర్ణమి సందర్భంగా వచ్చే భక్తుల కూ అన్న వితరణ కార్యక్రమం కొరకు 5000/- రూపాయలు విరాళంగా అందజేయడం జరిగింది. సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను గుర్తించి భక్తులకు అన్నదానం కొరకు ఈ విరాళం అందజేయడం జరిగినది అని తాడూరి మహేష్- లక్ష్మి తెలియజేశారు. మా ట్రస్ట్ కు విరాళం అందించిన పి ఎమ్ ఆర్ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడింగ్ దుబాయ్ మేనేజర్ తాడూరి మహేష్- లక్ష్మి కూ సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎద్దండి రాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యార్థుల పోరాట ఫలితం ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

– నంగునూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనరాజు నాగరాజు



నంగునూరు, జూలై 25 (తెలంగాణ పత్రిక):

కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల ప్రజాస్వామ్య పోరాటాలకు లభించిన విజయమని సిద్దిపేట జిల్లా నంగునూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనరాజు నాగరాజు అన్నారు. శనివారం నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థుల అభిప్రాయాలు, ప్రజల ఆకాంక్షలను కేంద్ర ప్రభుత్వం గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. విద్యారంగంలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా కేంద్ర ప్రభుత్వం సమగ్ర సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్య అందించే విధానాలను రూపొందించాలని కోరారు. ప్రజాస్వామ్య పద్ధతిలో జరిగిన ఉద్యమం విజయవంతం కావడం దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ బలాన్ని చాటిందన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి ఎనగందుల నితిన్, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు జాప తిరుపతి మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఆశయాలకు అనుగుణంగా విద్యా విధానాలను రూపొందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# రాహుల్ గాంధీ నిరంతర పోరాట ఫలితమే ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా

-పారుపల్లి విజయకుమార్

మధిర, తెలంగాణ పత్రిక; జులై 25:



మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ మాట్లాడుతూ దేశంలోని విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం పోరాటం చేశారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలనే లక్ష్యంతో రాహుల్ గాంధీ పార్లమెంట్‌లోనూ, ప్రజాక్షేత్రంలోనూ వారి సమస్యలను దేశప్రజల దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. విద్యార్థులకు అన్యాయం జరిగిన ప్రతిసారీ వారి తరఫున గళం విప్పిన నాయకుడు రాహుల్ గాంధీ యేనని కొనియాడారు. రాహుల్ గాంధీ పట్టుదలతో కూడిన పోరాటం, దేశవ్యాప్తంగా జరిగిన ప్రజా ఒత్తిడి ఫలితంగానే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, సమాన అవకాశాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, సూరంశెట్టి కిషోర్, వెంకట నర్సయ్య, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ జహంగీర్ ,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాగుడుకు బానిసైన వ్యక్తి అనుమానాస్పద మృతి

-కుళ్ళిపోయిన స్థితిలో మృత దేహాన్ని గుర్తించిన కుటుంబ సభ్యులు
-రాజగోపాలపేటలో ఘటన
.. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు



నంగునూరు, జూలై 25(తెలంగాణ పత్రిక):
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ (50)అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది. కుళ్ళి పోయిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జహంగీర్ కు సుమారు 30 సంవత్సరాల కిందట వివాహం అయ్యింది. 20 సంవత్సరాలుగా మద్యానికి బానిస కావడంతో అతని భార్య హైదరాబాద్‌లోని తన పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి అతను తన తల్లి ఫరీదాబేగంతో కలిసి గ్రామంలో నివసిస్తున్నాడు. ఈ నెల 21న రాత్రి మద్యం మత్తులో ఇంటికి వచ్చిన జహంగీర్ తన తల్లితో గొడవపడ్డాడు. దీంతో ఆమె తన కుమార్తె ఇంటికి వెళ్లింది. శనివారం ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు జాంగిర్ ఇంట్లో మృతదేహంగా పడి ఉండటాన్ని గుర్తించారు. అప్పటికే మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉంది. తన కుమారుడు మద్యానికి బానిసై మృతి చెందాడని అతని మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని తల్లి మహమ్మద్ ఫరీదా బేగం(70) పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు రాజగోపాల పేట పోలీసులు తెలిపారు.

## ఎల్ నినో నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి



నంగునూరు, జూలై 25(తెలంగాణ పత్రిక):
ఎల్ నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తోందని ఎంపీడీవో లక్ష్మప్ప పేర్కొన్నారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం మగ్దుంపూర్, సిద్ధన్నపేటలో సర్పంచులు పాకాల శ్రీనివాస్, సంగు పురేందర్ అధ్యక్షతన శనివారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మప్ప మాట్లాడుతూ వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి తక్కువ నీటితో సాగు చేసే పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద నీటిని నిల్వ చేసే పామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని చెప్పారు. ప్రభుత్వం అందించే సబ్సిడీలను సద్వినియోగం చేసుకుని ఆయిల్ పామ్ సాగు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావం వల్ల కలిగే నష్టాలను గణనీయంగా తగ్గించుకునేందుకు తక్కువ నీటి వినియోగం ఉండే పంటలను సాగు చేయడంతో పాటు, నీటి వాడకాన్ని మరింత తగ్గించేందుకు బిందు, తుంపర సేద్యం పరికరాలు వాడి సాగునీటిని పొదుపు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు ఏపీఎం పంచాయతీ కార్యదర్శి అనిత, ఉపసర్పంచి చిలుకల తిరుపతి రెడ్డి, వార్డు సభ్యుడు కందికట్ల రాజు, కాంగ్రెస్ నాయకులు పంగ రాజశేఖర రెడ్డి, బంగారి నర్సింలు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో రిమాండ్ ఖైదీ పరారీ.!

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జూలై 26 (తెలంగాణ పత్రిక):



పట్ట పగలే రిమాండ్ ఖైదీ పోలీసుల కళ్లు గప్పి పారిపోవడం సిద్దిపేట పట్టణంలో కలకలం రేపింది. ఎన్సాన్‌పల్లి శివారులోని జిల్లా జైలు నుంచి ఏడుగురు ఖైదీలను వైద్య పరీక్షల కోసం పోలీసులు సిద్దిపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. వారిలో బైక్ దొంగతనాల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న సాయికుమార్ అనే నిందితుడు పోలీసుల చెర నుంచి తప్పించుకొని పరారయ్యాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఆస్పత్రి పరిసరాల్లో వెతికారు. నిందితుడి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు.

# వర్షాలు లేక కరెంటు కోతతో ఎండుతున్న నారుమల్లు

-కరెంటు కోసం రైతాంగం కష్టాలు 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇవ్వాలి
-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 25:(తెలంగాణ పత్రిక):-
ఎల్ ని నో ప్రభావం వల్ల ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక భూగర్భ జలాలే ప్రధానమైనవని ఈ క్రమంలో పోసిన నారు మడికి విద్యుత్ సరఫరా సవ్యంగా లేక ఎండిపోతున్నాయని వెంటనే 24 గంటలు నిరంతరాయంగా కరెంటు ఇచ్చి రైతాంగాన్ని కాపాడాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల వల్ల వర్షాలు వెనుకపట్టుపట్టాయని ఈ క్రమంలో నార్లు పోసిన రైతులు ఇబ్బంది పడుతున్నారని వారు తెలిపారు. బోరు మోటార్లు నడపడానికి అవసరమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా లేకపోవడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం 12గంటలే విద్యుత్ సరఫరా



చేయటం వల్ల తడిపి న నారు మడులు మళ్లీ తడపాల్సి వస్తుందని మిగితా నార్మల్ లకు నీరందే పరిస్థితి లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు . ప్రభుత్వం రోజుకు 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నమని ప్రకటనలు చేయటం తప్ప క్షేత్రస్థాయిలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని వారు అన్నారు. కరెంటు కోసం రైతులు రాత్రి వేళలో కూడా పొలాల్లోనే గడుపుతున్నారని విద్యుత్ వచ్చిన వెంటనే మోటర్లు ఆన్ చేయాల్సి రావడంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని వాపోయారు. గంటల తరబడి ఎదురుచూసినా మధ్యలో కరెంట్ నిలిచిపోవడంతో సాగు పనులు అస్తవ్యస్తమయాయని వారు తెలిపారు. విద్యుత్ సరఫరా పై రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని విమర్శించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ కూడా లేకపోవడం వల్ల సమస్య మరింత జటిలంగా మారిందని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ల సామర్థ్యాన్ని పెంచడం లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించడం, విద్యుత్ సరఫరాకు నిర్దిష్ట షెడ్యూల్ ప్రకటించడం,ఫిర్యాదులపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని వారి డిమాండ్ చేశారు. కొత్తగా వ్యవసాయ మోటార్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు మంజూరులు ఇచ్చినా అవసరమైన మెటీరియల్ లేకపోవడంతో పనులు నిలిచిపోయాయని దీనివల్ల కనెక్షన్లు రాక రైతులు అదనపు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని లేనియెడల రైతాంగంతో ఉద్యమాలు చేపట్టాల్సిందే వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ఆయనతోపాటుగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి సిపిఎం పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి సిఐటియు నాయకులు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల అభివృద్ధి కోసం మరో ముందడుగు

-మున్సిపల్ అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ భేటీ

జగిత్యాల జులై 25 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి
జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ కమిషనర్ డ డైరెక్టర్ (మౌడ్ ) శ్రీదేవి, మున్సిపల్ ఇంజనీర్-ఇన్-చీఫ్ భాస్కర్ రెడ్డిని కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి జగిత్యాల మున్సిపాలిటీ పరిపాలన,అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీదేవికి జగిత్యాల మున్సిపాలిటీలో పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని,కొత్త కార్మికుల నియామకానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.అలాగే స్టాంప్ డ్యూటీ ఆదాయంలో ?6.13 కోట్లకు మున్సిపల్ పాలకవర్గం ఆమోదం తెలిపిన నేపథ్యంలో,వాటికి పరిపాలనా అనుమతులు (అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ) మంజూరు



చేయాలని కోరారు.దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం మున్సిపల్ ఇంజనీర్-ఇన్-చీఫ్ భాస్కర్ రెడ్డిని కలిసి అమృత్ పథకం కింద నిర్మించాల్సిన నీటి ట్యాంకులు,వాటర్ పైప్‌లైన్ పనులు,అలాగే యుఐడిఫ్ పరిధిలో టెండర్లు పూర్తయినా ఇంకా ప్రారంభం కాని అభివృద్ధి పనులపై చర్చించారు.పెండింగ్‌లో ఉన్న



పనులను వేగవంతం చేయాలని,కింది స్థాయి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే కోరగా,అందుకు కూడా అధికారులు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల కోసం ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

# మధిరను క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్దుతాం

-చైర్‌పర్సన్ సామినేని సుజాత!
-నాలుగో వార్డులో తడి-పొడి చెత్తపై అవగాహన!

మధిర, తెలంగాణ పత్రిక; జులై 25:
మధిర పట్టణాన్ని పరిశుభ్రతకు మారుపేరుగా,రాష్ట్రంలోనే నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా యంత్రాంగం అడుగులు వేస్తోంది.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో మధిర అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు వెల్లువెత్తుతుండటంతో,పట్టణంలో ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి.డిప్యూటీ సీఎం సంకల్పానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని, మన మధిరను మనమే క్లీన్‌గా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత పిలుపునిచ్చారు.ఈ అభివృద్ధి బాటలో భాగంగానే పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మన మధిర - మన బాధ్యత పేరుతో అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 90 రోజుల శానిటైజింగ్ యాక్షన్ ప్లాన్ అమలును ముమ్మరం చేశారు. ఇందులో తొలి దశలో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నాలుగో వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికుల్లో నూతన చైతన్యం నింపారు.వార్డులో గడపగడపకూ తిరిగిన ఆమె.. తడి



చెత్త, పొడి చెత్తను వేరుచేయడం వల్ల కలిగే లాభాలను ప్రజలకు పూసగుచ్చినట్లు వివరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుజాత మాట్లాడుతూ,చెత్తను ఎక్కడపడితే అక్కడ పారవేయకుండా మన మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బందికి అందించాలి.ప్రతి పౌరుడు తన ఇంటి పరిసరాలను కంటికి రెప్పలా శుభ్రంగా ఉంచుకుంటేనే మన పట్టణ సుందరీకరణ సాధ్యమవుతుంది. ఇది మనందరి సామాజిక బాధ్యత అని స్పష్టం చేశారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సహకారంతో జరుగుతున్న కోట్లాది రూపాయల అభివృద్ధి పనులతో పాటు,ప్రజల భాగస్వామ్యంతో మధిరను రాష్ట్రానికే ఆదర్శవంతమైన క్లీన్ అండ్ గ్రీన్ పట్టణంగా తీర్చిదిద్ది తీరుతామని ఆమె ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సామ్యూల్ బెనిటిక్ ఇస్రాయిల్ పాల్, ఇన్వింత్ర ప్రైవేటు లిమిటెడ్ సీఈవో సుద్దాల ఉదయ్ చంద్ర, 13 వార్డ్ కౌన్సిలర్ షేక్ రసీద్దీన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధిరలో ఇంజనీరింగ్ తరగతులు ఈ విద్యా సంవత్సరంలోనే ప్రారంభం

-మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను పరిశీలించిన జేఎన్‌టీయూ అధికార బృందం

మధిర, తెలంగాణ పత్రిక; జులై 25:
మధిరలో ఏర్పాటు కానున్న జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించి జేఎన్‌టీయూ అధికార బృందం శనివారం మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను సందర్శించి అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీలించింది. ఈ సందర్భంగా ఎస్‌బీటీఈటీ సెక్రటరీ పుల్లయ్య, జేఎన్‌టీయూ మందని ప్రిన్సిపాల్ డా. విష్ణు వర్ధన్, జేఎన్‌టీయూ సభ్యులు మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె. సాంబయ్య, జనరల్ హెడ్ వినోద్ కుమార్ కళాశాలలోని తరగతి గదులు,



ప్రయోగశాలలు, ల్యాబ్‌లు,ఇతర మౌలిక వసతులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుంచే మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు పాలిటెక్నిక్ కళాశాలలోనే తాత్కాలికంగా ఇంజనీరింగ్ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, సూరంశెట్టి కిషోర్, షేక్ జహంగీర్, జేఎన్‌టీయూ అధికారులను కలిసి మధిరలో ఇంజనీరింగ్ కళాశాల అభివృద్ధికి అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

-విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక





ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించి ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్, హోమ్ గార్డ్ సిబ్బందికి నిర్వహించిన వారాంత పరేడ్‌కు ఆయన హాజరై గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్డ్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ కనీసం అరగంట నడవడం, బయట ఆహారాన్ని వీలైనంత వరకు నివారించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. వారాంత పరేడ్ సిబ్బందిలో క్రమశిక్షణ, ఐక్యత, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.పోలీసు శాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే ఎప్పుడైనా తనను నేరుగా కలిసి తెలియజేయవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్ఐలు మధుకర్, సురేష్, రమేష్, ఆర్ఎస్ఐలు రాజు, శ్రవణ్ యాదవ్, దిలీప్, సాయి కిరణ్‌తో పాటు ఆర్మ్డ్ రిజర్వ్, సివిల్, హోమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాంపూర్‌లో యువత సంచలన నిర్ణయం

-బెల్ట్ షాపులపై గ్రామసభ ఉక్కుపాదం
-మద్యం విక్రయిస్తే రూ.50 వేల జరిమానా

నంగునూరు, జూలై 25(తెలంగాణ పత్రిక):




గ్రామంలో విచ్చలవిడిగా సాగుతున్న బెల్ట్ షాపుల కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేసిన యువత, మహిళలు కలిసి రాంపూర్ గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. గ్రామంలో సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ యువకులు ముందుకు రావడంతో గ్రామసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. గ్రామంలో మద్యం విక్రయాలు, బెల్ట్ షాపులు కొనసాగడం వల్ల కుటుంబ కలహాలు, అప్పులు, యువత భవిష్యత్తు దెబ్బతింటున్నాయని సభలో పలువురు ప్రస్తావించారు. ముఖ్యంగా మహిళలు మద్యపాన దుష్పరిణామాలను వివరిస్తూ గ్రామంలో మద్యం విక్రయాలను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన గ్రామసభ సభ్యులు గ్రామ శ్రేయస్సు దృష్ట్యా కఠిన నిర్ణయం తీసుకున్నారు. గ్రామసభ తీర్మానం ప్రకారం గ్రామ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహించినా, బెల్ట్ షాపులు నడిపినా వారిపై రూ.50 వేల జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలకు కూడా సహకరిస్తామని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి, కుటుంబాల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఈ నిర్ణయానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గోక మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ యువత చొరవతో తీసుకున్న ఈ నిర్ణయం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని అన్నారు. గ్రామంలో మద్యపానాన్ని అరికట్టేందుకు ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. ఉపసర్పంచ్ బొడిగె తిరుపతి గౌడ్ మాట్లాడుతూ మద్యం రహిత గ్రామంగా రాంపూర్‌ను తీర్చిదిద్దేందుకు గ్రామపంచాయతీ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేశ్, రాజు, పద్మ, నర్సవ్వ, మాజీ ఎంపీటీసీ ఎనగందుల నితిన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్, డ్వాక్రా గ్రూప్ లీడర్లు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ టీచర్లు, మహిళలు, యువకులు అరుణ్ రెడ్డి, ప్రగత్ రెడ్డి, రాజేశ్, అమర్, గణేశ్, నవీన్, నాగరాజు, వాసు, గ్రామ పెద్దలు రాంరెడ్డి, లింగం, యాదగిరి, తిరుపతి, శ్రీహరి, నర్సింలు, బాపు రెడ్డి, అశోక్ తదితరులు పాల్గొన్నారు. గ్రామసభలో తీసుకున్న ఈ తీర్మానం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, రాంపూర్‌ను మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# బాధ్యతలను సద్వినియోగం చేసుకోవాలి

-అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి
-నూతన పదాధికారులకు ఎంపీ రఘునందన్ రావు పిలుపు

నంగునూరు, జూలై 25(తెలంగాణ పత్రిక):



"పార్టీ ఇచ్చిన బాధ్యతలు కేవలం పదవులు కావు.. ప్రజలకు సేవ చేసే అవకాశాలు. ప్రతి పదాధికారి క్షేత్రస్థాయిలో పనిచేయాలి. సిద్ధిపేట జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు అన్నారు. నూతనంగా నియమితులైన భారతీయ జనతా పార్టీ సిద్ధిపేట జిల్లా పదాధికారులను శనివారం హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా నాయకత్వం కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ చేర వేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. దేశ ప్రజలలో బీజేపీపై విశ్వాసం పెరిగిందని చెప్పారు. తెలంగాణలోనూ బీజేపీకి ఆదరణ పెరుగుతోందన్నారు. దీనిని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా పదాధికారులను శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పని చేయాలని పదాధికారులను కోరారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన పదాధికారులు మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతామని చెప్పారు. సిద్ధిపేట జిల్లాలో బీజేపీ విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు భైరి శంకర్ ముదిరాజ్, బీజేపీ నేతలు వాసరి యాదమల్లు, వెంకటేశ్, మోహన్ నాయక్, విభీషన్ రెడ్డి, జాలిగామ సురేశ్, గుండ్ల జనార్దన్, సుభాష్ రెడ్డి, సురేశ్ గౌడ్, మార్కండేయులు, మల్లేశ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఎస్ఆర్ వీసా హబ్ కన్సల్ట్స్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భాస్కరరావు

మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 25:(తెలంగాణ పత్రిక):-



మిర్యాలగూడ పట్టణంలోని అశోక్‌నగర్‌లో ఎస్ఆర్ వీసా హబ్ కన్సల్ట్స్ కార్యాలయం ప్రారంభమైంది. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లబోతు భాస్కర్‌రావు చేతుల మీదుగా శనివారం కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు విదేశీ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విదేశాల్లోని ప్రభుత్వ, పబ్లిక్ యూనివర్సిటీల్లో అందుబాటులో ఉన్న తక్కువ ఫీజులు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రాయితీలు తదితర అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి, వారి అర్హతలకు అనుగుణంగా ఉన్నత విద్యకు మార్గదర్శకత్వం అందిస్తామని పేర్కొన్నారు. యూరప్ తదితర దేశాల్లో ఎంబీబీఎస్, ఇంజినీరింగ్, పైలట్, ఎల్ఎల్‌బీ కంప్యూటర్ సైన్స్, డేటా అనలిటిక్స్ వంటి వివిధ కోర్సుల్లో విద్యార్థులకు విద్యా అవకాశాలను కల్పించేందుకు సహకారం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు అధిక విద్యా రుణాల భారాన్ని భరించకుండా అర్హత ఉన్నవారికి అందుబాటులో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రాయితీలు, తక్కువ ఫీజు విద్యా అవకాశాలను వినియోగించుకునేలా మార్గదర్శకత్వం అందించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులకు కూడా విదేశాల్లో వివిధ డిప్లొమా, కెరీర్ ఆధారిత కోర్సులు చదివే అవకాశాలపై మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా హోటల్ మేనేజ్‌మెంట్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, డేటా అనలిటిక్స్ తదితర కోర్సుల ద్వారా విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాల వైపు విద్యార్థులను ప్రోత్సహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ సీతా కోటేశ్వరరావు తీరం శెట్టి, రేపల్లె రమేష్, కొల్లా సైదులు, నజీర్, తాటికొండ జానకిరామ్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మొద్దు నిద్రలో సెంట్రల్ డ్రైనేజీ కాంట్రాక్టర్

-వివరణ కోరేందుకు ఫోన్ చేసిన స్పందించని ప్రభుత్వ అధికారులు
-మూడు నెలలుగా తవ్వించే తప్ప పూర్తి చేయని పనులు
-నరకయాతన అనుభవిస్తున్న,ప్రజలు వాహనదారులు...!



మధిర, తెలంగాణ పత్రిక; జూలై 25:



మధిర పట్టణంలోని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గెస్ట్ హౌస్ నుంచి బైపాస్ రోడ్ మీదుగా ఎన్జీవోస్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై సెంట్రల్ డ్రైనేజీ పనులు ప్రారంభించి మూడు నెలలు గడిచినా ఇప్పటికీ పూర్తి చేయకపోవడం ప్రభుత్వ అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. రోడ్డును తవ్వి అలాగే వదిలేయడంతో వర్షపు నీరు నిలిచి బురదమయంగా మారింది. ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నా, అత్యవసర సేవల వాహనాలు కూడా ఇబ్బందులతోనే ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ఎన్జీవోస్ కాలనీ, ముస్లిం కాలనీ, హనుమాన్ కాలనీ ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలను పూర్తిగా పట్టించుకోకుండా పనులను నిర్లక్ష్యంగా సాగదీస్తున్న కాంట్రాక్టర్ తీరుపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై వివరణ కోరేందుకు పలుమార్లు ఫోన్ చేసినా అధికారులు, కాంట్రాక్టర్ స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని మండిపడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఈ నిర్లక్ష్య కాంట్రాక్టర్‌పై అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, డ్రైనేజీ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి రహదారిని వాహనాల రాకపోకలకు అనువుగా మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

-బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య



కామారెడ్డి ,జూలై 25,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అచ్చంపేట్ గ్రామ శివారులో ఉన్న నిజాంసాగర్ ప్రాజెక్టు గోల్ బంగ్లా సమీపంలోని నిర్మాణంలో ఉన్న ఏకో టూరిజం కాటేజీల్లో జరిగిన రూ.1.75 లక్షల విలువైన చోరీ కేసును బాన్సువాడ రూరల్ సిఐ తిరుపయ్య శాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక ఆధారాల సహాయంతో ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసి, చోరీకి గురైన మొత్తం సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎ. తిరుపయ్య శుక్రవారం కేసు వివరాలను వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కాటేజీల్లో గతంలో పనిచేసిన ఇద్దరు వ్యక్తులు ఆన్‌లైన్ బెట్టింగ్, మద్యానికి బానిసలై ఉద్యోగాలు కోల్పోయారు. తమను ఉద్యోగం నుంచి తొలగించిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్‌పై కక్ష పెంచుకుని ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి సమయంలో మారుతి రిట్జ్ కారులో పటాన్‌చెరువు నుంచి అచ్చంపేట్‌కు చేరుకున్నారు. అనంతరం కాటేజీల్లో ఎవరూ లేని సమయంలో గదికి ఉన్న తాళాన్ని రాయితో పగులగొట్టి లోపలికి ప్రవేశించి రెండు కట్టర్లు, రెండు వెల్డింగ్ మిషన్లు, ఒక కాపర్బాక్స్‌తో పాటు మొత్తం రూ.1.75 లక్షల విలువైన వస్తువులను చోరీ చేసి అదే కారులో తీసుకెళ్లారు. ఈ ఘటనపై ఏకో టూరిజం కాటేజీ సూపర్‌వైజర్ అందె మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో, రూరల్ సీఐ ఎ. తిరుపయ్య నేతృత్వంలో పోలీసులు సాంకేతిక ఆధారాలు సేకరించారు.

# మౌలిక వసతులతో తహసీల్దార్ కార్యాలయ నిర్మాణం

-స్థలాన్ని పరిశీలించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి
-ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడమే లక్ష్యం



ఆత్మకూర్, జూలై 25 (తెలంగాణ పత్రిక):



ఆత్మకూరు మండల కేంద్రంలో పునర్నిర్మించనున్న తహసీల్దార్ కార్యాలయానికి సంబంధి ంచిన స్థలాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థలం, భవన నిర్మాణానికి సంబంధించిన అంశాలు, ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన సౌకర్యాలపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ.. తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ఒకే చోట అన్ని సేవలు సులభంగా అందే విధంగా నూతన కార్యాలయ భవనాన్ని నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యాలయంలో అవసరమైన అన్ని మౌలిక వసతులు, ప్రజలకు అనుకూలమైన సౌకర్యాలు కల్పించేలా నిర్మాణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు సౌకర్యవంతంగా ఉండటం ఎంతో ముఖ్యమని అన్నారు. నూతన తహసీల్దార్ కార్యాలయం నిర్మాణంతో అధికారులు, సిబ్బందికి మెరుగైన పని వాతావరణం కల్పించడంతో పాటు ప్రజలకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. స్థల పరిశీలన సందర్భంగా సంబంధిత అధికారులు కార్యాలయ నిర్మాణానికి సంబంధించిన వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో అధికారులు, తాసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కమలాపురం రమేష్, రేవురు జలంధర్ రెడ్డి , రేవూరి జయపాల్ రెడ్డి, కంచ రవి, పరికరాల వాసు ముద్ధం సాంబయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో పలు అంశాలపై సమీక్ష సమావేశం



మాడుగులపల్లి నల్గొండ//జూలై 25:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాడుగులపల్లి మండల స్పెషల్ ఆఫీసర్ సమక్షంలో శనివారం ఉదయం 11గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో మండలంలో ఉన్న వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. 1. తాగునీటి సరఫరా 2. వర్షపు నీటి సంరక్షణ 3. వ్యవసాయం ఉ ఉద్యానవన శాఖ 4. వనమహోత్సవం 5. గుడిసెల స్థితి (హట్స్ ధృవీకరణ 6. స్వచ్ఛ భారత్ మిషన్ 7.జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఎన్ ఎఫ్ బి ఎస్ 8. సర్ 9. గ్రామ సంఘం (వి వో ) భవనం అనే అంశాలపై చర్చించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి టీ సంగీత, మండల రెవెన్యూ అధికారి ఎస్ సరోజ పావని, ఏఈపిఆర్ మధు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రసాద్, ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి, ఏపీయం మధు,, హౌసింగ్ ఏఈ సౌమ్య, అగ్రికల్చర్ ఆఫీస్ ఏఈఓ నితిన్, మండల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం: డీఎస్పీ నాగేంద్రచారి

-పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాల స్వాధీనం
-బెల్ట్ షాపుపై కేసు నమోదు
-సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచన్న

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక





సిరిసిల్లజిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, సంబంధిత యజమానులు అవసరమైన పత్రాలు సమర్పించి వాహనాలను తీసుకెళ్లాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న కొక్కుల ఆంజనేయులుపై కేసు నమోదు చేసి, 3 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. నేరాల నియంత్రణలో భాగంగా అనుమానిత వ్యక్తులను తనిఖీ చేసి, వారి ప్రస్తుత నివాసం, ఉపాధి తదితర వివరాలను సేకరించారు. ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దని వారికి సూచించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్రచారి మాట్లాడుతూ, ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడం, అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కాలనీల్లో కొత్తగా వచ్చే వ్యక్తులు, అనుమానాస్పద కదలికలను గుర్తించేందు కు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందన్నారు. స్వీయ రక్షణ కోసం ప్రతి కాలనీలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, నేరాల నియంత్రణలో అవి కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. యువత గంజాయి, మాదకద్రవ్యాలు తదితర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లలను చదువుపై దృష్టి పెట్టేలా ప్రోత్సహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, విక్రయాలపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజా జీవనానికి భంగం కలిగించే లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు నాగరాజు, గణేష్, రంజిత్, ఆర్ఎస్ఐ శ్రీనివాస్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బొద్దుల కిరణ్ శాస్త్రి కి' "శ్రీలక్ష్మి నరసింహ ఉపాసనాచార్యులు 'బిరుదు తో ఘన సత్కారం

రాజన్న సిరిసిల్ల జూలై 25, తెలంగాణ పత్రిక





అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఆధ్వర్యంలో తమిళనాడులోని పుణ్యక్షేత్రం శ్రీరంగంలో ఘనంగా నిర్వహించిన 28వ మహాసభల సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా, సుభాష్‌నగర్‌కు చెందిన ప్రముఖ పురోహితులు, శ్రీ లక్ష్మీనరసింహ అనుగ్రహ పీఠం వ్యవస్థాపకులు బొద్దుల కిరణ్ శాస్త్రి గారిని "శ్రీ లక్ష్మీనరసింహ ఉపాసనాచార్యులు" అనే విశిష్ట బిరుదుతో ఘనంగా సత్కరించారు. శ్రీ బొద్దుల కిరణ్ శాస్త్రి గారు శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆరాధనలో విశేష సేవలందిస్తూ, తమ పీఠంలో ప్రతిరోజూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి మూలమంత్ర నిత్య హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. గతంలో వరుసగా 365 రోజుల పాటు నిరంతరాయంగా నిత్య హోమాన్ని నిర్వహించి. దైన ఆధ్యాత్మిక సేవను అందించారు. ప్రస్తుతం కూడా పీఠంలో ప్రతిరోజూ నిత్య హోమం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల సమక్షంలో కొనసాగుతున్నాయి. ఆధ్యాత్మిక సేవలు, వైదిక సంప్రదాయాల పరిరక్షణ, శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఉపాసన ప్రచారంలో విశేష కృషిని చేయడం జరుగుతుంది ఇటువంటి వ్యక్తికి అఖిల భారత పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఈ గౌరవ బిరుదును ప్రదానం చేసింది. ఈ విశిష్ట సత్కారం లభించడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజలు, ఆధ్యాత్మిక వేత్తలు, వేద పండితులు, భక్తులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీ బొద్దుల కిరణ్ శాస్త్రి గారికి అభినందనలు తెలియజేశారు.

# తొలి ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్

-కన్నెపల్లి నుంచి నీటి ఎత్తిపోతలకు సీఎం రేవంత్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు కలగాలని ఆకాంక్ష

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 25, తెలంగాణ పత్రిక



ఆషాఢ తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చందుర్తి మండల కేంద్రంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో 24 గంటల అఖండ భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. గత 16 సంవత్సరాలు గా ఈ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలందరికీ తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే కన్నెపల్లి పంపు హౌస్ నుంచి నీటిని లిఫ్ట్ చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అమ్మవారి ఆశీస్సులు, మంచి ఆలోచన కలగాలని కోరుకున్నట్లు అల్లాడి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాధు సజ్జన భజన మండలి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తొలి వందే భారత్ స్లీపర్‌కు లైన్ క్లియర్.. ఈ రూట్లోనే పరుగులు.. ముహూర్తం ఫిక్స్!

వందే భారత్ ప్రయాణికులకు శుభవార్త. త్వరలో తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ స్లీపర్ రైళ్లు రానున్నాయి. ఈ మేరకు రైల్వేశాఖ కసరత్తులు చేస్తోంది. ఇప్పటివరకు తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ రైళ్లు మాత్రమే నడుస్తున్నాయి. వీటిల్లో స్లీపర్ క్లాసులు లేవు. దీంతో దూర ప్రాంతాలకు వెళ్లేవారు అసౌకర్యానికి గురవుతున్నారు.
వందే భారత్ ప్రయాణికులకు గుడ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల ప్రజలకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. త్వరలో వందే భారత్ స్లీపర్ రైళ్లను తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అయితే దేశంలో తొలి వందే భారత్ స్లీపర్ రైలు మొదలై చాలా రోజులు కాగా.. ఏపీ, తెలంగాణలో ఈ వెర్షన్ రైళ్లు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయనే దానిపై ప్రయాణికులు ఎదురుచూస్తున్నారు. అయితే ఇప్పుడు ఎట్టకేలకు క్లారిటీ ఇచ్చింది. త్వరలో ఏపీలో తొలి వందే భారత్ స్లీపర్ రైలును అందుబాటులోకి తీసుకొచ్చేందుకు రైల్వేశాఖ ప్రణాళికలు రచిస్తోంది. విజయవాడ డివిజన్‌లో దీనిని తీసుకురానున్నారని వార్తలు వస్తున్నాయి. విజయవాడ-బెంగళూరు, విజయవాడ- చెన్నై లేదా విశాఖపట్నం-బెంగళూరు మార్గంలో దీనిని ప్రవేశపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఏపీలో తొలి వందే భారత్ స్లీపర్ ప్రస్తుతం ఉన్న వందే భారత్ రైళ్లల్లో స్లీపర్ క్లాసులు లేవు. కేవలం కూర్చోని ప్రయాణం చేయగలిగే విధంగా సీట్లు ఉన్నాయి. దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రాత్రి సమయంలో కూర్చోని ప్రయాణం చేయాలంటే ఇబ్బందికరంగా ఉంటుంది. దీంతో రాత్రిపూట ప్రయాణాన్ని మరింత సౌకర్యవంతంగా మార్చాలనే ఉద్దేశంతో రైల్వేశాఖ స్లీపర్ రైళ్లను ప్రవేశపెట్టింది. దేశంలో తొలి రైలు హౌరా-గువహతి మధ్య ప్రవేశపెట్టగా.. ఈ ఏడాది దసరా నుంచి విజయవాడ డివిజన్‌లో ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఉన్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు స్వల్ప, మధ్య దూర ప్రయాణాల కోసం చైర్ కార్ కోచ్‌లను కలిగి ఉండగా.. ఈ స్లీపర్ వెర్షన్‌ను ప్రత్యేకంగా రాత్రిపూట, సుదూర ప్రయాణాల కోసం రూపొందించారు. ప్రస్తుతం వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులు విజయవాడ మీదుగా సికింద్రాబాద్, చెన్నై, విశాఖపట్నంకు నడుస్తున్నాయి. స్లీపర్ రైళ్లను అంతరాష్ట్ర ప్రయాణాల కోసం
వినియోగించనున్నారు. విమానం తరహాలో లగ్జరీ సౌకర్యాలు వందే భారత్ స్లీపర్ రైళ్లు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. వీటిలో 16 కోచ్‌లు ఉంటాయి. విమానం తరహాలో లగ్జరీ సౌకర్యాలు ఉంటాయి. ఎల్ఈడీ లైటింగ్, సౌండ్‌ప్రూఫ్ క్యాబిన్‌లు, హై-స్పీడ్ వై-ఫై కనెక్టివిటీ, మొబైల్ ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌ల కోసం ఛార్జింగ్ పాయింట్లు, ఆటోమేటిక్ స్లైడింగ్ డోర్‌లతో కూడిన ప్రీమియం ఇంటీరియర్‌లు ఉంటాయి. అటు సికింద్రబాద్-ఢిల్లీ మధ్య వందే భారత్ స్లీపర్ తీసుకొచ్చేందుకు దక్షిణ మధ్య రైల్వే సిద్ధమవుతోంది

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143